## జీవిత సభ్యతం

**2012 మార్చి – ఏప్రిల్ నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఏప్రిల్, 2012 | చికోటి దేవయ్య, సిరిసిల్ల | రూ. 1000.00 |
| 2. | ఏప్రిల్, 2012 | బిరి ఏక్‌నాథ్, సిరిసిల్ల | రూ. 1000.00 |
| 3. | ఏప్రిల్, 2012 | కూన వైకుంఠం, సిరిసిల్ల | రూ. 1000.00 |
| 4. | ఏప్రిల్, 2012 | సోమర్తి మల్లిఖార్జున్, వరంగల్ | రూ. 1000.00 |
| 5. | ఏప్రిల్, 2012 | ఎల్లేశ్వరం శ్రీనివాసరావు, సిరిసిల్ల | రూ. 1000.00 |
| 6. | ఏప్రిల్, 2012 | గంప శ్రీకాంత్, సిరిసిల్ల | రూ. 1000.00 |
| 7. | ఏప్రిల్, 2012 | ఊటూరి పూర్ణచందర్, సిరిసిల్ల | రూ. 1000.00 |
| 8. | ఏప్రిల్, 2012 | జి. సురేష్, రామగుండం, కరీంనగర్ | రూ 0500.00 |
| 9. | ఏప్రిల్, 2012 | వైద్య అంబాద్రి స్వామి, నిజామాబాద్ | రూ. 0500.00 |
| | | మొత్తం | **రూ. 8,000.00** |

## పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు). 2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు. 3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/– పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్:**
**ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్–500087**
**ఫోన్:99595–53218, malladisukku@gmail.com.**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 12 హైదరాబాద్ ఏప్రిల్ 2012 పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/–**



.

ing.

n has



## మెహెరస్థాన్-కొవ్వూరు

2012 ఫిబ్రవరి 28 - 2013 ఫిబ్రవరి 28 వరకు

# పసిడి పండుగ వేడుకలు

2013 ఫిబ్రవరి 28 నాటికి మెహెరస్థాన్ ప్రారంభించి 50 వసంతాలు నిండుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని 2012 ఫిబ్రవరి 28 నుండి స్వర్ణోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. తొలి ప్రేమిక సహవాస్ శ్రీ కోడూరి వారి కుమారుడు శ్రీ కోడూరి ప్రసాద్ వారికుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనాయి. కాగా, రాష్ట్రంలో గల పలు బాబా సెంటర్లు ప్రతినెలా ఒక్కొక్క జిల్లా చొప్పున 2012 ఫిబ్రవరి 28 నుండి ప్రతి 2వ శని, ఆదివారాలలో ప్రత్యేక సహవాస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. **సహవాస్ నిర్వహించే రెండు రోజులలో మెహెరస్థాన్ ధర్మశాలలో బస ఉచితంగా ఏర్పాటు చేశారు. కాగా, 2012 మే 12, 13తేదీలలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలు, జూన్ 9,10 తేదీలలో కృష్ణా జిల్లా బాబా సెంటర్ల ఆధ్వర్యంలో బాబా సహవాస్ జరుగనుంది.**

# మెహెరస్థాన్ ధర్మశాల సప్తమ వార్షికోత్సవం

**మెహెరస్థాన్ ధర్మశాల 7వ వార్షికోత్సవాన్ని జూలై 29, 2012, ఆఖరి ఆదివారం ఉ. 7.30 నుండి సాయంత్రం 6 దాకా నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ వై.యస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మెహెరాబాద్ నుండి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ ఆయన భార్య ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారు. కాగా ఉత్తరాదిన గల పలు బాబా సెంటర్ల ప్రేమికులు నూరుమంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని , స్థానిక తెలుగు బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని బాబావారి ఆశీశ్సులు పొందవలెనని శ్రీ రావు కోరారు.**



# YOUNG ADULT SAHAVAS

**Theme: Hold Fast to My Daman.**

మెహెరాబాద్‌లో యంగ్ అడల్ట్ బాబా ప్రేమిక సహవాస్ 2012 జూన్ 21 నుండి 28 వరకు ఏర్పాటు చేశారు. ఆసక్తి గల యువత http://ambppct.org/events/sahavas.php సంప్రదించగలరు. 18-35 మధ్య వయస్సుగల యువత అర్హులు.



మెహెర్‌బాబా ఏప్రిల్ 2012

**మెహెర్‌బాబా సందేశం**

## కోరికలను త్యజించాలి

అవసరాలు వేరు. కోరికలు వేరు. ఈ రెంటినీ చాలా జాగ్రత్తగా విశ్లేషించుకోవడం అత్యవసరం. నీవు అనుకోవచ్చు. నాక్కావల్సినవన్నీ నా అవసరాలేనని. కానీ, అది పొరబాటు. ఎడారిలాంటి చోట నీవు ఒకవేళ చిక్కుబడితే అక్కడ నీకు స్వచ్ఛమైన మంచినీళ్ళు అవసరం. కానీ, నిమ్మరసం కాదు కదా!!

-మెహెర్‌బాబా


**గౌరవ సంపాదకులు**

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

**krishnanandm@yahoo.com**

**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**

**దశిక ప్రసాదరావు**

**040-65699611**


## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | శాలిగ్రాం శర్మ | 6-12 |
| 2. | స్వార్థం | 13-15 |
| 3. | నిస్వార్థ సేవ | 16-17 |
| 4. | లార్డ్ మెహెర్ | 20-29 |
| 5. | కృష్ణనాయర్ | 30-34 |
| 8. | బాబావారి హెచ్చరికలు | 35 |
| 9. | మెహెర్ హెల్త్ సెంటర్ | 36 |
| 10. | ప్రార్థనలు | 38-39 |



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,

మెహెర్‌బాబా,

గోదావరి గార్డెన్స్, యాప్రాల్,

ప్లాట్ నెం. 32,

జె.జె. నగర్‌కాలనీ ,

సికింద్రాబాద్-500 087

ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# యువ బాబా ప్రేమిక సదస్సు

## 2012 మే 26, 27 తేదీలలో

హైదరాబాద్‌లోని జూబ్లీ బాబా సెంటర్‌లో రెండ్రోజుల యువ బాబా ప్రేమిక సదస్సు 2012 మే 26, 27 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకులు శ్రీ రాజేంద్ర మెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు. 18-35 సంవత్సరాల వయస్సు వున్న యువత అందరూ ఈ సదస్సులో పాల్గొనేందుకు అర్హులు. **మెహెర్‌బాబా ప్రవచనాలు, భగవద్వచనం** తదితర అంశాలపై సదస్సులో విస్తృత చర్చ వుంటుంది. ఈ అంశాలపై సాధికారికంగా ప్రసంగించగల యువతీ యువకులకు రమారమిన 20 నిముషాలు సమయం కేటాయిస్తామన్నారు. కాగా వీరు ప్రసంగించే అంశాల వివరాలను ముందుగా తెలియజేయవలిసివుంటుంది. ఈ సదస్సు కేవలం 75 మందికి మాత్రమే పరిమితం. వీరందరికీ భోజన, బస వసతి ఏర్పాట్లు జూబ్లీ బాబా సెంటర్‌లోనే ఏర్పాటుచేశారు. ఆసక్తిగల యువతీ యువకులందరూ తమ పేర్లు, తదితర వివరాలను 2012 మే 10 లోగా నమోదు చేసుకోవాలని శ్రీ రాజేంద్రమెహెర్ కోరుతున్నారు. అన్ని ఉత్తరప్రత్యుత్తరాలను ఇ-మెయిల్ **seminar.jh@gmail** ద్వారా జరపమని కోరారు.

# ఢిల్లీ బాబా సెంటర్ 60వ వార్షికోత్సవం

2012 డిశంబరు 1-3 తేదీలలో న్యూ ఢిల్లీ లోని స్థానిక బాబా సెంటర్ 60వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు ఆహ్వానం పంపారు. ఆసక్తి గల వారు తప్పక పాల్గొనగలరు. మరిన్ని వివరాలకు కార్యదర్శి, ఢిల్లీ బాబా సెంటర్, ఫోన్: 011-43169000 సంప్రదించగలరు.

# ముంబయిలో బాబా ప్రేమిక సహవాస్

1922 జూన్ 7న కొంతమంది శిష్యులతో ముంబాయిలోని మంజిల్ -ఇ- మీంలో మెహెర్‌బాబా తన తొలి ఆధ్యాత్మిక ఆశ్రమాన్ని నెలకొల్పారు. మెహెర్‌బాబా ఆ ఆశ్రమాన్ని నెలకొల్పి 90 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా 2012 జూన్ 6, 7 తేదీలలో ముంబాయిలో ప్రత్యేక ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేశారు. ఆసక్తిగలవారు ఈ రెండ్రోజుల సహవాస్‌లో తప్పక పాల్గొనవల్సిందిగా డా॥ ఎస్. నాగేంద్ర ప్రసాద్, హైదరాబాద్ (94406 02754) కోరుతున్నారు. మరిన్ని వివరాలకు డా॥ ప్రసాద్ లేదా శ్రీ బి.రామకృష్ణయ్యలను సంప్రదించగలరు.





# సంపాదకీయం రాయబారులు

మెహెర్‌బాబా 44 సంవత్సరాలు మౌనంగా వున్నారు. 1925 జూలై 10 నుండి ఆయన భౌతిక దేహాన్ని 1969 జనవరి 31న వదిలే వరకూ కఠిన మౌనంలోనే వున్నారు. మౌనంలోనే అయన మస్తులనే భగవదోన్మత్తులతో సాంగత్యం చేశారు. ఆ దరిమిలా సత్య జీవన విధానంలో నవజీవనం, మనోనాశ్ కార్యక్రమాలు నిర్వహించారు. బాబా మౌనంగానే 13 సార్లు ప్రపంచ దేశాలలో పర్యటించారు. ఈ పర్యటనలో ఘోర కారు ప్రమాదానికి గురయ్యారు. మరోసారి 1950వ దశకంలో పూనే నగరానికి సమీపంలోని సతారాలో రెండవసారి కారు ప్రమాదం జరిగింది.

ఇదంతా కూడా యావత్తు మానవాళికోసం తాను అనుభవించానని బాబా పలుమార్లు స్పష్టం చేశారు. గమ్మత్తు ఏమంటే ఇంతటి విపత్కర పరిస్థితుల్లో వుండి కూడా **భగవద్వచనం, ప్రవచనాలు** వంటి అద్భుతమైన గ్రంథాలను మెహెర్‌బాబా విశ్వమానవాళి కోసం అందజేశారు. ఈ గ్రంథాలలో మానవ పరిణామక్రమం నుండి భగవంతునిలో ఐక్యం వరకూ అనేక నిగూఢమైన, ఎంతో శక్తివంతమైన విషయాలను యావత్తు మానవాళి కోసం ఆయన అందజేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సృష్టి పరిణామంలో మెహెర్‌బాబా స్పృశించని అంశమంటూ ఏమీ లేదని చెప్పేలా అనేక విషయాలను మెహెర్‌బాబా తన ప్రవచనాలలో పొందుపరిచారు. ఈ విషయాలపై పెద్దలు చాలామందికి చక్కని అవగాహన వుంది.

బాబావారిచ్చిన ప్రవచనాలు, భగవద్వచనంపై నేటి యువతకు సరైన అవగాహన, శిక్షణ ఇప్పించాల్సివుంది. ఈ విషయమై వారికి తగిన అవకాశాలు లేని కారణంగానే వారిలో సరైన అవగాహన కొరవడిందని పలువురి అభిప్రాయం.

ఈ లోటును పూరించే దిశగా హైదరాబాద్‌లోని జూబ్లీ సెంటర్ నిర్వాహకులు 2012 మే, 26 -27 తేదీలలో రెండు రోజులపాటు మెహెర్‌బాబా సాహిత్యంపై ఒక చక్కని అవగాహనా సదస్సును జూబ్లీ బాబా సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో యువత తన అనుభవాలను తెలియజేసే అవకాశమూ కలగజేశారు. ఇటీవల కాలంలో బాబా సాహిత్యంపై ఏర్పాటు చేసిన సదస్సుల్లో తెలుగువారికిది తొలి ప్రయత్నం అనొచ్చు. విశామైన పృథ్విని చిన్ని అద్దంలో చూపించే ప్రయత్నమైనా... నిర్వాహకుల ప్రయత్నాన్ని అభినందించాలి. సుమారు నూరుకు పైగా బాబా సెంటర్లున్న తెలుగునాట నుండి ఆసక్తి గల యువత ఈ సదస్సులో పాల్గొనే ప్రయత్నం చేయాలి. సదస్సులో పాల్గొనేవారి సంఖ్యను పరిమితంగా వుంది. అర్హులైనవారు తప్పక హాజరుకావాలి. వారు భవిష్యత్తులో మెహెర్‌బాబా సాహిత్య రాయబారులు అవుతారని ఆశిద్దాం. ❋

# శాలిగ్రాం శర్మ

## (1928 - 2012)



అవతార్ మెహెర్‌బాబా స్వయంగా ఎంపిక చేసుకున్న ఎందరో ప్రేమికులలో శాలిగ్రాం శర్మ కూడా తొలివరుసలోనే నిలుస్తారు.

హమీర్‌పూర్ నుండి ప్రచురిస్తున్న **'మెహెర్ పుకార్'** హిందీ మాస పత్రికకు ఆయన సంపాదకునిగా చాలా కాలం పనిచేశారు.

ఆయన 2012 మార్చి 20, మ.3.15 నిముషాల సమయంలో బాబానామం స్మరిస్తూ బాబాలో ఐక్యమయ్యారు.

ఆయన వయస్సు 84 సంవత్సరాలు.

సన్నగా, పొడవుగా, నల్లకోటు ధరించి ఎప్పుడూ నవ్వుతూ కనిపించే శాలిగ్రాంజీ హమీర్‌పూర్ జిల్లాలో చాలాకాలంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు.

అవతారుని అమరతిథి రోజుల్లో ప్రతి ఏడాది జనవరి 31న హిందీలో 'ప్రభుస్తుతి' పఠించేవానిగా తెలుగు బాబా ప్రేమికులందరికీ చిరపరిచితులు.

రాష్ట్రంలో అనేక బాబా సెంటర్లకు ఆయన పలు సందర్భాలలో విచ్చేశారు.

మెహెర్‌బాబా సందేశాలు ప్రవచనాలపై శాలిగ్రాం అనర్గళంగా ప్రసంగించేవారు.

తన జీవితాన్ని అవతారునికే అంకితమిచ్చిన ధన్యజీవి శాలిగ్రాం శర్మ.

అంతేకాదు, మెహెర్‌బాబాను తొలిసారిగా దర్శించుకున్న సమయంలో,

బాబా నీకేం కావాలి? అని అడిగితే,

మణులూ, మాణిక్యాలు కావాలని ఆయన కోరలేదు.

'బాబా నీ ప్రేమకు సర్వార్పణ అయ్యే అవకాశం కల్పించమని' మాత్రం వేడుకున్నాడు.





శాలిగ్రాం శర్మాజీ మెహెర్‌బాబా పరిధిలోకి ఎలా వచ్చారో ఆయన పలు సందర్భాలలో స్వయంగా చెప్పారు.

ఈ సందర్భంగా ఆనాటి వారి మాటలు ఒకసారి స్మరించుకుందాం.

శ్రీ శాలిగ్రాం శర్మ 1928 జనవరి 14న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఝాన్సీకి సమీపంలో గల మాగర్‌పూర్ అనే చిన్న గ్రామంలో జన్మించారు.

ఆయన పుట్టిన నాలుగేళ్ళకే తల్లి కన్నుమూసింది. తండ్రి ఓ పెద్ద ఆసామి. కొడుకు సంగతి ఏమీ పట్టించుకునేవాడు కాదు. దాంతో ప్రేమ ఎరుగని చిన్నతనం తనదని ఆయన తరచు చెప్పేవారు. ఆ రోజుల్లో ప్రపంచమంతా తనని ద్వేషిస్తోందని భావించేవాడినని ఆయన చెప్పారు. దాంతో సన్యాసం తీసుకోవాలని, భగవధ్యానంలో కాలం గడపాలని భావించాడు. ఆ కోరికే మౌనంగా నన్ను అవతార్ మెహెర్‌బాబా వైపు నడిపించిందంటాడాయన.

ఇదిఇలావుండగా, ఒకసారి ఇంట్లో ఎవరికీ చెప్పాపెట్టకుండా, తోటి స్నేహితుడితో కలిసి చేతిలో ఒక గులాబీ, మరో చేతిలో భగవద్గీత పట్టుకుని బదరీనాథ్ కెళ్ళిపోదామని హిమాలయాల వైపు బయల్దేరాడు.

అప్పుడాయనకి 11 సంవత్సరాల వయస్సు.

తీరా అక్కడి దాకా వెళ్ళకముందే, దారిలో తనతోపాటు వచ్చిన స్నేహితుడికి ఆతనికి తెల్సినవాళ్ళు కన్పించి, ఇంట్లో వాళ్ళకు చెబుతామని బెదిరించారో ఏమో, అతను అక్కడ్నుంచి తన ఇంటికి తిరిగి వెళ్ళిపోయాడు.

ఐనా సరే ఒంటరిగా ముందుకు రైల్లో ప్రయాణిస్తున్న శాలిగ్రాంజీకి తోటి ప్రయాణికుడొకరు, ఒక సాధువు, అతను పుట్టు గుడ్డి కూడా, .. ... ఇలా శాలిగ్రాం ఇంట్లో చెప్పాపెట్టకుండా బద్రీనాథ్‌కు బయల్దేరాడని తెలుసుకుని, ఆ పుణ్య తీర్థాలలో దేముడు, దైవభక్తి కంటే కూడా అనేక అరాచక శక్తులు ఎక్కువగా వున్నాయని చెప్తాడు. తిరిగి ఇంటికెళ్ళి, బుద్ధిగా చదువుకొని పెద్దవాడివయ్యాక దైవదర్శనం చేసుకుందువని నాలుగు మంచిమాటలు చెప్పి శర్మాజీని ఒప్పించాడు.

అంతేకాదు దేవుడే తన భక్తుడ్ని వెదికి పట్టుకుంటాడని, శర్మాజీకి తప్పక భగవత్‌సాన్నిధ్యం లభిస్తుందని ఆ సాధువు దీవించాడు. సాధువు మాటలు ఆలకించిన శర్మాజీ, తన ప్రయత్నం విరమించుకుని తిరిగి స్వగ్రామం చేరాడు. ఆ దరిమిలా, లక్నో విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తర్వాత పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్సులో ఉత్తీర్ణుడయ్యాక, అలహాబాద్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సర్కారు నౌకరీలో చాలాకాలం పనిచేశాడు. ఐతే ఇలా ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ తన జీవిత లక్ష్యమైన భగవధ్యానం మరిచిపోతున్నానని, బలవంతంగా తక్కువ ఆహారం తీసుకొని, అర్థాకలితో గడపడం ప్రారంభించాడు.

భగవంతుడు కనిపించే వరకు నిండుగా భోజనం చేయనని ప్రతినబూనాడు.

ఇది ఇలా వుండగా ఓ ఏడాది కూడా తిరగకమునుపే అలహాబాద్ నుండి శర్మాజీని హమీర్‌పూర్‌కు బదిలీ చేశారు. హమీర్‌పూర్‌లో బాబా ప్రేమికులు పరమేశ్వరీదయాళ్ పుకార్, కేశవనారాయణ్ నిగం వంటి పలువురు బాబా ప్రేమికులతో పరిచయమవుతుంది. వారి ద్వారానే బాబా గురించి తెలుసుకుని, బాబా సాహిత్యం ముఖ్యంగా భగవద్వచనం వంటి గ్రంధాలు ఆసాంతం చదవటంతో బాబా దర్శనం కోసం తహతహలాడతాడు.

శర్మాజీ హమీర్‌పూర్‌కి చేరుకున్న తొలిరోజుల్లోనే తన స్నేహితుడైన హరిశంకర్ ద్వారా మెహెర్‌బాబా గురించి తొలిసారిగా తెలుసుకుంటాడు. అలా తన స్నేహితుడు మెహెర్‌బాబా పేరు ఉచ్చరించగానే సోఫాలో నవ్వుతూ కూర్చున్న మెహెర్‌బాబా చిత్రం కనపడుతుంది. బాబా ఆ క్షణంలో తెల్లని సాద్రాలో పింక్ కలర్ కోటు ధరించినట్లు చూశానని శర్మాజీ చెప్పేవాడు.

ఆ సమయంలో సాద్రా ధరించిన ఆ వ్యక్తి ఎవరో నేను పోల్చుకోలేకపోయానని ఆయన వివరించేవాడు.

ఇదంతా 1960 నాటిమాట.

**ఇకపై శాలిగ్రాం శర్మాజీ మాటల్లో .. ...**

అప్పటికే హమీర్‌పూర్‌లో మెహెర్ ప్రేమమేళా, బాబా సహవాస్ ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఆ తర్వాత్తర్వాత శ్రీ జి.యస్.ఎన్.మూర్తి, కిషన్ సింగ్, తోడి సింగ్, ప్రకాశ్‌వతి, మధుసూధన్, సుభద్ర వంటి బాబా ప్రేమికులతో నాకు పరిచయమయింది. – నేను బాబా దర్శనం కోసం పరితపిస్తున్న సమయమది.

ఆ సమయంలో నా పరిస్థితి చూసిన మధుసూధన్ డిసెంబర్ 4న అహ్మద్‌నగర్‌లో బాబా ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక ప్రేమిక సహవాస్‌లో నాకు బాబా దర్శనం ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని చెప్పాడు. కానీ ఇదొక ప్రత్యేక సమావేశం.

ఈ సమావేశానికి చాలా కొద్దిమందిని బాబా ప్రత్యేకంగా ఆహ్వానించారు.

వీలయితే నన్ను బాబాకి పరిచయం చేస్తానని, ఓ ప్రయత్నంగా నన్ను అహ్మద్‌నగర్‌లోని సరోష్ సినిమాహాలు దగ్గరకు రమ్మన్నాడు. కానీ, బాబా సోదరుడైన జాల్ అది సాధ్యం కాకపోవచ్చని అభ్యంతరం చెప్పాడు. ఆ ప్రత్యేక సహవాస్ ఆహ్వానితులకే పరిమితమని, తీరా నేను వెళ్తే అనుకున్నట్లు బాబావారి దర్శనం దొరకకపోవచ్చని హెచ్చరించాడు.

దీంతో నా నెత్తిమీద చల్లని ఐసు గడ్డ పెట్టినట్లైంది.

ఐతే నా పరిస్థితిని చూసిన జాల్ హృదయం కరిగి, సరే, అహ్మద్‌నగర్‌కు రావల్సిందని, బాబా దర్శనం ఇప్పించేందుకు తనవంతు ప్రయత్నంగా చేస్తానని హామీ ఇచ్చాడు.

ఇది ఇలా వుంటే బాబా ఆ సమావేశాన్ని కాస్తా రద్దు చేశారు.

ఐతే, డిసెంబరు 25న తాను బాబాను దర్శించుకుంటున్నానని, ఆ రోజున నా





గురించి బాబాకు చెప్తానని, నా ఫోటో ఒకటి పంపితే దాన్ని బాబాకు చూపిస్తానని జాల్ నాకు లేఖ రాశాడు.

నేను ఆ మాదిరిగానే జాల్‌కు ఠంచనుగా నా ఫోటోను, బాబాకు ఒక లేఖ జతపరిచి పంపాను.

అన్నట్లుగానే నేను బాబాకు రాసిన ఉత్తరాన్ని, నా ఫోటోని జాల్ భాయ్ బాబా ఎదుట వుంచి,

నా గురించి బాబాకు అంతా చెప్పానని ఉత్తరం రాశాడు.

బాబా నా ఫోటోకేసి చూసి, **ఓ ఇతను** గురించి నాకు తెలుసు.

తప్పక ఓ రోజున నా దర్శనం ఇస్తానని జాల్‌తో చెప్పారని జాల్ ఆ లేఖలో రాశాడు.

ఇది నాకేంతో ఉపశమనం కలిగించింది.

కానీ, బాబా దర్శనం కోసం నాలో ఆరాటం మాత్రం రోజు రోజుకీ ఎక్కువయింది.

1961 ఫిబ్రవరి 24న భోపాల్ సెంటర్ బాబా జన్మదినోత్సవాలు జరుపుకుంటోంది. కేశవ్‌నారాయణ్ నిగంను ప్రత్యేక అతిధిగా ఆహ్వానించారు.

ఆయనతో పాటు నేనూ ఆనాటి సమావేశానికి వెళ్ళాను.

భోపాల్ నుండి బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ

**'By your mercy I surrender myself to you as birthday greeting."**

**'నీ దయవల్ల, నీ జన్మదిన శుభాకాంక్షలుగా, నాకు నేనుగా నీకు సర్వార్పణ అవుతున్నానని'** వినయంగా, వినమ్రతతో బాబాకు తంతి పంపాను.

బాబావారి ప్రవచనాలపై, సందేశాలపై పలు సందర్భాలలో ప్రసంగించే అవకాశాలు నాకు లభించాయి.

1961 మే 14న బాబా పూనేలో దర్శన కార్యక్రమం ఏర్పాటుచేశారని పుకార్‌జీ మాతో చెప్పాడు.

నేను వారందరితో కల్సి పూనేకు అమితానందంతో బయల్దేరాను.

మే 14న సా. 4 గంటలకు బాబాతో మాకు ప్రత్యేక దర్శన అవకాశం ఇచ్చారు.

నాకు ఆ రోజు ఇంకా చాలా స్పష్టంగా గుర్తుంది.

నేను బాబా గదిలోకి అడుగిడగానే,

తెల్లని సాద్రాలో బాబా సోఫాలో కూర్చునివున్నారు.

ప్రేమ నిండిన వాతావరణం, చాలా ప్రశాంతంగా వుంది.

చల్లని పున్నమి కాంతి మెహెరుడి చుట్టూతా నిండి వున్నట్లుంది.

పుకార్‌జీ నన్ను బాబాకు పరిచయం చేశాడు.

తొలిసారిగా బాబా నన్ను ఏమని ప్రశ్నించారో తెలుసాండి?

**కడుపునిండా తింటున్నావా**? లేక ఇంకా అర్ధాకలితోనే వుంటున్నావా? అని ప్రశ్నించారు.

బాబావారి దర్శన భాగ్యం లభించనుందని **ఆదీ సీనియర్** నుంచి టెలిగ్రాం వచ్చే దాకా కడుపారా తినలేదని, ప్రస్తుతం ఫరవాలేదన్నట్లు పుకార్‌జీ నా గురించి బాబాతో చెప్పాడు.

కడుపారా తినడం ఎందుకు మానేసినట్లు? అని బాబా నన్ను అడిగి,

నా జవాబు అందుకోకుండానే – పదండి! ప్రక్కనే వున్న బాబా దర్శనం ఇస్తున్న హాలులోకి వెళ్దామన్నారు.

ఆ దర్శన సమయంలో బాబా తెల్లని సాద్రా ధరించి, పైన పింక్ రంగు కోటు ధరించారు.

ఇదిగో, నాకు మెహెర్‌బాబా నామం తొలిసారిగా నా చెవులను తాకినప్పుడు, ఆ క్షణంలో నాకు కనిపించిన మెహెర్‌బాబాలాగా తిరిగి నాకిప్పుడు దర్శనమిచ్చారు.

నేను ఇంకా సంభ్రమాశ్చర్యంలో ఉండగానే, వేదిక పైన మైకులో హమీర్‌పూర్ నుండి వచ్చిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మెహెర్‌బాబాకు, అక్కడ విచ్చేసివున్న బాబా ప్రేమికులందరికీ నన్ను పరిచయం చేశారు.

బాబా నాకేసి చూసి "What do you want?" ? నీకేం కావాలి? అని ప్రశ్నించారు.

"I want to be true to my surrender to Baba."

బాబా నీకు సర్వార్పణ అయ్యేలా దీవించమని కోరుకున్నాను.

బాబా ఎంతో సంతోషించారు.

**'ఇలా ఈ మాదిరిగా ఇంతక్రితం నన్నెవరూ కోరలేదని' బాబా చమత్కరించారు.** అంతేకాదు, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రపంచం ముంగిట నేనే అందరికీ సర్వార్పణ అయ్యానని బాబా అన్నారు.

"Nobody has said that before. Now the conditions are such that it is I who has to surrender before the world."

ఈ మాటలు విని ఇదేదో తిరకాసనుకున్నాను.

ఈ మాటలను అర్థం చేసుకుంటూ, బాబా నన్ను అంగీకరించలేదేమోననుకున్నాను.

ఇలా నా మనస్సులో ఆ భావన రాగానే, బాబా మండలి సభ్యుడైన ఏరుచ్ బాబా సంజ్ఞలు వివరిస్తూ, సర్వార్పణ అంటే నీకు నీవుగా అవతారునికి అంకితం కావాలి. పెద్ద చెక్క మొద్దును లోపలంతా డొల్ల చేస్తే చక్కని వాయిద్యంగా వీనులవిందైన సంగీత ధ్వనిని ప్రదర్శిస్తుంది. అదే పెద్ద చెట్టు మ్రానును తెస్తే అది ఏ చప్పుడూ చేయలేదు కదా! ఓ బండరాయికి ఎలాంటి చైతన్యం వుండదు.

ఆ మాదిరిగా సర్వార్పణ అయిన వ్యక్తి ఎలాంటి కోరికలూ లేకుండా వుండాలి. నేల మీద ఉండే గుప్పెడు మట్టిని భక్తి ప్రపత్తులతో నెత్తి మీద జల్లుకున్నా, కాలి క్రింద నలిగినా, మట్టిలో పెద్ద తేడా ఏమీ ఉండదు.





అ మాదిరిగా సర్వార్పణలో బాబా పాదాలక్రింద ధూళిగా మారిపోవాలి, అని ఏరుచ్ సర్వార్పణ అనే విషయమై సాధికార వివరణ ఇచ్చాడు.

"Baba is saying that surrender demands total emptiness within. If you beat a solid block of wood, no musical sound can be produced. But if the same block is made empty within by giving it the shape of a drum, it becomes a wonderful musical instrument. A rock has no desire. In the same way, in surrender one has to free himself from his own desires. Dust, trampled or reverently smeared on the head, remains unaffected. In the same way surrender means becoming the dust.

ఇంతకీ శాలిగ్రాం నాకెందుకు సర్వార్పణ కావాలని ఆశిస్తున్నాడు? అని బాబా తిరిగి ప్రశ్నించారు. దీనివల్ల ప్రపంచానికంతటికీ అతను ఎందుకూ పనికిరానివాడవుతాడని బాబా చమత్కరించారు. (Why Shaligram is seeking total surrender to me? This will make him useless for the world.")

బాబా ప్రేమికుడైన రమ్జాని పర్షియన్‌లో ఒక పద్యాన్ని చదివి వినిపించమన్నారు.

దాని అర్థం వివరిస్తూ నేను నా ప్రియతముడికి సర్వార్పణ అయిన క్షణం నుండీ నేనీ ప్రపంచానికి ఎందుకూ పనికిరానివాడినయ్యానని, ("Since the time I have surrendered myself to my Beloved, I have become totally useless for the world.") బాబా సంజ్ఞలతో వివరించారు.

నీ ఇచ్ఛకు నేను సర్వార్పణ అయి,

ఈ ప్రపంచానికి పనికిరానివాడినయ్యే శక్తిని ప్రసాదించమని నేను తిరిగి బాబాను వేడుకున్నాను.

ఆ తర్వాత బాబా నా కుటుంబం గురించి, భార్యా పిల్లల గురించి అడిగి వారికి నాయందు నమ్మకం వుందా? అని అడిగారు.

వారి గురించి ఏమైనా ఆలోచించావా?

(Baba then enquired about Shaligram's family members — kids and wife — and asked, "Do they have faith in Me? What will happen to them? Have you thought about that?" ) అన్నారు.

బాబా అలా అనగానే, నేను అన్నీ వదిలి నీకు సర్వార్పణ అవుతాను బాబా అన్నాను.

"I leave everything to You, Baba."

భగవంతుని ఇచ్ఛకు కట్టుబడ్డాక, ఇక సాధించవల్సిందంటూ ఏమీ ఉండదని బాబా హెచ్చరించారు.

(Baba then said, "After surrender to the will of God, nothing remains to

be achieved.” )

ఆ తర్వాత బాబా నన్ను ఓ పాట పాడమని పుకార్ చేత చెప్పించారు.

నా హృదయాన్ని నా పాట రూపంలో బాబా పాదాలపై వుంచాను.

నన్ను నీ దరి చేర్చుకో.

నీకు సర్వార్పణ అయ్యేలా నాకు తగిన శక్తిని ఇవ్వమని

నా పాటలో బాబాను వేడుకున్నాను.

బాబా ఉన్నఫళంగా ఆ సమయంలో కొద్దిసేపు ఎంతో కాంతివంతంగా,

కోటి సూర్యకాంతులతో ప్రకాశంగా వున్నారు. ఆ సమయంలో మేమున్న దర్శన హాలంతా కూడా ఆ కాంతి పుంజంతో నిండిపోయింది. పెద్ద పిడుగు పడినంత శబ్దం నేను విన్నాను. ఇంతలో బాబా తన చేతిని పైకి ఎత్తి..

భగవంతుడు నీ మొర ఆలకించాడు.

నీ కోరిక నెరవేరుతుందని..బాబా ప్రకటించారు.

Suddenly Baba became supremely radiant and, raising His hand, said, “God has heard you and has granted your wish.” At that time the entire hall was filled with brilliant light and a deafening explosion was heard by Shaligram.

నేను అమితానందంలో ఉండగా బాబా నాకు ఐదు చాక్లెట్లు బాబా తన ప్రసాదంగా ఇచ్చారు. అందులో ఒకటి పోయిందనుకున్నాను కానీ ఆ ఐదవ చాక్లెట్ నేను పడుకునే మంచంపైనే ఉంది. ఆ ఐదింటిని నేనే తినేశాను.

ఆ మర్నాడు 15వ తేదీన బాబా నాకు గట్టి ఆలింగనం ఇచ్చారు. బాబా తన ముఖాన్ని నా ముఖం దాకా తీసుకుని, తన మృదువైన చెంపలను నా చెంపలకు ప్రేమగా తాకించారు. నాకా సమయంలో నా శరీరం గుండా హై ఓల్టేజ్ కరెంటు నాలో ప్రవహించినట్లైంది. నా ఆనందానికి అవధుల్లేవు.

**నీ ప్రాపంచిక విధులన్నింటినీ సక్రమంగా నిర్వర్తించు. ప్రతివానిలో బాబాను దర్శించుకో. దేని గురించి బాధ వద్దని బాబా తన వీడ్కోలు సందేశంలో నాకు అభయమిచ్చారు.**

అన్నింట్లో నిన్ను దర్శించడం అంటే మరింత వివరంగా చెప్పమనగానే... అదేదో సరైన సమయంలో నేను చూసుకుంటాను. దాని గురించి అంతగా ఆలోచన వద్దులే అని బాబా నన్ను హెచ్చరించారు.

**ఆనాటి నుండీ నేటి దాకా బాబా సేవలోనే తరించిన శాలిగ్రాం శర్మ ధన్యుడు.**





# మెహెర్‌బాబా ప్రవచనం

# స్వార్థం

మనుష్యుల్లో కలిగే కోరికల వల్ల, ఆ కోర్కెలను సాధించాలనే ఆరాటం వల్ల స్వార్థం ఉద్భవిస్తుందని మెహెర్‌బాబా స్పష్టం చేశారు. పరిణామక్రమంలో మానవుల్లో చైతన్యం అనేక రకాలైన సంస్కారాలతో నిండి ఉంటుంది. ఈ సంస్కారాలే కోరికలుగా బయటకు కనబడతాయి. మానవ చైతన్యాన్ని ఈ కోరికలు నియంత్రిస్తాయి. కోర్కెల వెనుక ఒక వ్యక్తి గత జన్మల సంస్కారాల శక్తి ఆధారపడి ఉంటుందని బాబా స్పష్టం చేశారు. స్వార్థం గురించి మెహెర్‌బాబా ప్రవచనం ఇలా వుంది. దయచేసి పరిశీలించండి.

**తీవ్రమైన కోర్కెల తృష్ణతో అత్యంత అసంతృప్తి:-**

‘అహం’ అంటే ఏమిటి? అహం అంటే మనిషి తన గురించి తాను ఏర్పరుచుకున్న భావన అని అర్థం చెప్పుకోవచ్చు. ఇవిగో, ఇలాంటి అహంతో సతమతమయ్యే వ్యక్తి కామ - క్రోధాలతో కలగలిపి ఉంటాడు. కామం, అత్యాశ ఈ రెండూ చాలాచోట్ల ఒకేలా కన్పిస్తాయి. అయితే ఈ రెంటిలో కొంత తేడా ఉంది. అదేమంటే, ‘కామం’ - శారీరక వాంఛకు సంబంధించింది. ఇది సహజంగా మనం చూస్తున్న ఈ ప్రాపంచిక సంబంధమైంది కూడా. అత్యాశ-ఇది మానసికంగా అవిశ్రాంతను కల్గిస్తుంది. పెద్ద పదవులు, హోదాలు అనుభవించాలని, కోర్కెలను సాధించాలనే ‘అత్యాశ’ కల్గిస్తుంది. ‘అత్యాశ’ - మానసికోద్రేకాన్ని సూచిస్తుంది. ఇది సూక్ష్మ ప్రపంచానికి సంబంధించింది. ఆ మాదిరిగా - ‘కామం’ - స్థూల ప్రపంచానికి, ‘అత్యాశ’ - సూక్ష్మ ప్రపంచానికి సంబంధించినవి.

**ఇక మూడవ రకం క్రోధం**

‘క్రోధం’ (కోపం) ఉద్రేకపూరితమైన మనస్సు వెంట వచ్చే ‘పొగ’ లాంటిది. కోపం - ‘అహం’ని పెంచి పోషిస్తుంది. కోపం ఆధిపత్యాన్ని కోరుతుంది. కోపానికి మనస్సు ప్రధాన స్థానం. క్రోధం, మానసిక ప్రపంచానికి సంకేతం. ఈ మాదిరిగా కామ, మోహ, క్రోధాలు మనిషి యొక్క స్థూల (దేహం) , సూక్ష్మ (హృదయం), మానసిక (మనస్సు) ప్రపంచాలకు - వరుసగా వాటి మాధ్యమాలుగా పన్జేస్తాయి. కామ, మోహ, క్రోధాల వల్ల మనిషి ఎంతో అసంతృప్తికి గురవుతాడు. కామ - క్రోధ - మోహాల వల్ల స్వార్థం మానవుని ఆవహిస్తుంది.

**ఆనందానికి చక్కని రహదారి:-**

మనిషి స్వార్థం వల్ల అసంతృప్తికి గురౌతాడు. ఆనందంగా ఉండటం - ప్రతి మనిషికి లభించిన ఒక హక్కు అయితే, కోరికలు అవిశ్రాంతతను తెచ్చిపెడ్తాయి. నీవు

అనుకున్నది సాధించలేకపోతే నిరాశకు – అసంతృప్తికి గురౌతావు. ఒకవేళ నీవు అనుకున్నది సాధించగల్గితే, ఇంకా – మరింత – మునుముందు ఇంకా ఎంతో సాధించాలనే దృష్టితో అసంతృప్తికి గురౌతావు. కాబట్టి **'నాకింత మేర చాలు – నేను సంతోషంగా ఉన్నానని – సంతృప్తిగా – ఆనందంగా ఉండటం మనిషి అలవరుచుకోవాలి.**

**కోరికలను త్యజించాలి:-**

అవసరాలు వేరు. కోరికలు వేరు. ఈ రెంటినీ చాలా జాగ్రత్తగా విశ్లేషించుకోవడం అత్యవసరం. నీవు అనుకోవచ్చు – నాక్కావల్సినవన్నీ నా అవసరాలేనని. 'కానీ – అది పొరబాటు. ఎడారిలాంటి చోట నీవు ఒకవేళ చిక్కుబడితే అక్కడ నీకు స్వచ్ఛమైన మంచినీళ్ళు అవసరం. కానీ – నిమ్మరసం కాదు కదా!! ఈ మానవ దేహం ఉన్నంత కాలం, ప్రతి వ్యక్తికీ ఏదో ఒక రూపంలో కనీస అవసరాలంటూ ఉంటాయి. ఆ అవసరాలు తప్పక కల్పించుకోవాలి కూడా. అందులో తప్పు లేదు. కానీ – కోరికలు అలా కాదు – ఊహాజనిత ఆలోచనల నుంచి ఉద్భవిస్తాయి. నిజమైన ఆనందం లభించాలంటే అలాంటి కోర్కెల్ని సమూలంగా నిర్దాక్షిణ్యంగా మొదట్లోనే తుంచివేయాలి. కోర్కెలతోటే స్వార్థం జనిస్తుందని గమనించాలి.

కాబట్టి, కోర్కెలను త్యజించి నిష్కామమయమైన జీవితాన్ని గడపడం అలవర్చుకోవాలి.

**ప్రేమ – సేవ:-** 'ప్రేమ' – ఎక్కడ ఉంటే అక్కడ స్వార్థం నశిస్తుంది. మనిషి ఎప్పుడైతే తన పరిధిని పెంచుకుని, తన మంచి పనుల ద్వారా – ఇతరులకు తగిన సేవ చేయడం ద్వారా సంతృప్తి పొందుతాడో – అప్పుడు ఆ వ్యక్తిలో మంచి కోరికలు ఉద్భవిస్తాయి. మంచి కోరికల వలన స్వార్థం తొలగిపోతుంది. మంచి పనులు నిరంతరం చేస్తుండటం వల్ల స్వార్థం నశిస్తుంది. మంచి పనులు చేయడం వల్ల స్వార్థ చింతన తొలగిపోతుంది. ఈ మంచితనం – మంచి పనులు చేయడం ద్వారా మానవ ఆత్మ – స్వయం జ్ఞానాన్ని సంపాదించుకుంటుంది. అజ్ఞానాన్ని తొలగించుకుంటుంది.

మానవ ఆత్మ మంచితనంతో – మంచి పనులు చేయడంతో భగవంతునివైపు ప్రయాణిస్తుంది. స్వార్థం నశించడంతో విశ్వమయమైన 'నేను'లో లీనమౌతుంది. దీన్నే 'స్వాత్మ' అనొచ్చు. ఈ 'స్వాత్మ' – స్థితి – మంచి – చెడులకు అతీతమైంది. మాయామయ బంధనాలకు ఆవల తీరాన ఉండే స్థితి. ఈ స్థితిలో సాధారణంగా భావించే స్వార్థం – నిస్వార్థం అనే భావాలు మచ్చుకైనా ఉండవు. ఈ స్థితిలో – ఈ అనుభవం ద్వారా అనంత ఆనందం, పరిపూర్ణమైన శాంతి లభిస్తాయి. ఈ స్థితిలో ఎలాంటి వ్యక్తిగత ఆలోచనలు ఉండవు. అనంత ఆనందం, భగవత్ ఆనందం – భగవదైక్యత అనే అత్యున్నత సత్యాన్ని కనుగొనడం జరుగుతుంది. అన్ని తత్వాలు ఇందులోనే ఇమిడి ఉంటాయి.





**సత్యంతో ఏకత్వం:-**

కోర్కెలు అన్నింటినీ తొలగించుకుని, మీ హృదయం పరిశుభ్రంగా భగవంతుని కోసం పరితపించేలా ఆలోచించండి. అనంతమైన ఆనందం అన్నిచోట్లా అపరిమితంగా ఉంది. అయినా కూడా – అజ్ఞానాంధకారంలో పుట్టుకొచ్చిన కోర్కెల వలయం వల్ల మీకా అనంతమైన ఆనందం లభించడం లేదు. మనుషుల్లో ఉండే అహంభావం, కోర్కెలు, సంపూర్ణంగా సమూలంగా, నిర్మూలించిననాడే – ప్రతి వ్యక్తి తన అంతిమ లక్ష్యమైన అనంతమైన ఆనందాన్ని అందుకోగల్గుతారు. కోరికలను త్యజించడమంటే, కనీస సౌఖ్యాలను – అవసరాలను సయితం వదిలిపెట్టమని అర్థం ఏమాత్రం కాదు. జీవితంపై వ్యతిరేకత పెంచుకోమనీ ఏమాత్రం కాదు. జీవితంపై వ్యతిరేకత వల్ల మానవుడు అమానుషంగా మారతాడు. ఆధ్యాత్మికత – మానవత్వానికి దూరంగా లేదు. ఆధ్యాత్మికత మానవుడ్ని మరింత మానవత్వంతో నింపేదిగా ఉండాలి. ఆధ్యాత్మికత మనిషిని మనిషిగా మార్చాలి. ఆధ్యాత్మికత ప్రకృతిలో లభించేవి మరింత ఆనందంగా ఆస్వాదించేలా చేస్తుంది. తన నిత్యకృత్య పనులు – భవబంధాలు తుంచుకోవల్సిన పన్లేదు. అయితే, ఈ ప్రాపంచిక విషయాల్లో లీనమై పన్జేస్తూ, తన విధులు – పనులు సక్రమంగా నిర్వహిస్తూనే, ఆత్మ పరిశుద్ధంగా – స్వచ్ఛంగా – ఎలాంటి అవాంఛనీయ కోరికలు దరిచేరనీయకుండా ఉండగల్గాలి.

ఏవో బంధనాలు అంటుకుంటాయని జీవితం నుంచి పారిపోవల్సిన పనిలేదు. జీవితాన్ని అనుభవిస్తూ ద్వంద్వాలకు అతీతంగా ఉన్నప్పుడే ఆధ్యాత్మికత సిద్ధిస్తుంది. మాయాజనితమైన ఈ ప్రపంచంలో అన్నింటికీ దూరంగా ఉంటూనే అన్నింటి మధ్యా జీవితాన్ని సంపూర్ణంగా గడిపినప్పుడే – జీవితానికి పరిపూర్ణత సాధ్యమౌతుందని మెహెర్‌బాబా అన్నారు.

## కొమరాడ



కొమరాడ బాబా సెంటర్ నిర్మాణం చురుకుగా సాగుతోంది. నిర్మాణపు పనులు కొనసాగేందుకు వీలుగా విరాళాలు పంపవల్సిందిగా బాబా ప్రేమికులు శ్రీ డి. వెంకట్రావు కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 9490663619 సంప్రదించవలిసిందిగా ఆయన కోరుతున్నారు. ఆన్‌లైన్‌లో పంపగోరువారు. APGV Bank,Komarada; A/c No: 73022408003; IFSC:SBINORRAPGB2227 అని తెలియజేశారు.

# నిస్వార్థ సేవ

మెహెర్‌బాబా తన భక్తులకు ప్రధానంగా మూడు విషయాలు 1. ప్రేమ 2. విధేయత 3. సేవ, నిత్య జీవనంలో తు.చ.తప్పక ఆచరించాలని తన ప్రవచనాలలో పలుమార్లు స్పష్టం చేశారు. ఆపదలో ఉన్నవారికి నిస్వార్ధ సేవలందించమని, అలాగే ప్రతి ఫలాపేక్ష ఆశించవద్దని మోహెర్‌బాబా పలుమార్లు ఉద్భోదించారు.

ఈ విషయాన్నే ఒక కథాంశం ద్వారా, ఆయన మండలి సభ్యుడైన ఏరుచ్ ఇలా వివరించారు.

అదొక మారుమూల చిన్న గ్రామం. ఆ గ్రామంలో సరైన సమయానికి వర్షాలు పడక దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. పంటలు పండవు. బావులు ఎండిపోయాయి. త్రాగడానికి గుక్కెడు నీళ్ళు కరవయిన పరిస్థితి. ఈ స్థితిలో వారు చేయాల్సిన పూజలన్నీ చేశారు. ఒక మంచి వర్షం కురిపించమని దేవుడిని వేడుకోని రోజంటూ లేదు. ఇలాంటి పరిస్థితిలో చివరాఖరకన్నట్లు వారి అంతిమ ప్రయత్నంగా గ్రామంలోని జనాభా అంతా గుంపుగా పట్టణంలో ఉంటున్న ఓ సద్గురువు దగ్గరకెళ్ళి తమ పరిస్థితి చెప్పుకుని ప్రాధేయపడ్డారు. అంతా విన్న ఆ సద్గురువు కూడా తానేమీ సహాయం చేయలేనని, ఇదంతా దైవీ ప్రణాళిక ద్వారా జరుగుతోందని చెప్పాడు. తాను దైవ నిర్ణయాన్ని ఎదిరించలేనని తన అశక్తతను తెలియజేశాడు.

అయ్యా – మీరే అలాగంటే మాకెవరు దిక్కని సద్గురువు ఎదుట గ్రామీణులు రెండు చేతులూ జోడించారు. వాళ్ళ కళ్ళలో నీళ్ళు చిప్పరిల్లాయి. సద్గురువు ఒక్క క్షణం కళ్ళుమూసుకుని ఈ సమస్యకు పరిష్కార మార్గంగా గ్రామస్థులతో ఫలానా పట్టణంలోని ఫలానా స్త్రీని కల్సి, ఆమెను భగవంతుడిని ప్రార్ధించమని వేడుకోమని, తగిన ఉపశమనం తప్పక లభిస్తుందని హామీ ఇచ్చాడు. దాంతో గ్రామ పెద్దలు కొందరు ఆమె అడ్రస్సు వెదుక్కుంటూ పట్టణానికి వెళ్ళారు. ఆమె ఎక్కడ వుండేది తెలుసుకునేందుకు తగిన వాకబు చేయగానే ఊర్లోని వారందరూ గ్రామ పెద్దలకేసి ఎగా దిగా చూసారు. అవహేళనగా ఆమెతో ఏం పని? అని ప్రశ్నించారు. మీకీ వయస్సులో ఇలాంటి పాడు ఆలోచనలా? అని ఎకసక్కం చేశారు. ఆ తర్వాత తెలిసిన విషయం ఏమంటే, ఆ ఊర్లో ఆమె ఒక వేశ్యవాటికలో వుంటుంది.

ఆమె ఒక పేరెన్నికగన్న వేశ్య. మరి సద్గురువు అలాంటి ఆమె దగ్గరకా మనల్ని వెళ్ళమని సలహా ఇచ్చింది అని పెద్దలు ఒక్క క్షణం సంశయించారు. ఏదిఏమైనా సద్గురువు చెప్పినట్లే చేయాలని ఆమె దగ్గరకెళ్ళి వారు వచ్చిన విషయమంతా ఆమెతో చెప్పారు.





ఆమె కూడా అవాక్కయింది. తానొక వేశ్యనని, కులటనని చెప్పింది. నా ప్రార్థనలు భగవంతుడు ఆలకిస్తాడా? అని తిరిగి పెద్దలను ప్రశ్నించింది.

ఐనా, ప్రయత్నంలో తప్పు ఏముందని దేవుడిని ప్రార్ధించేందుకు ఆమె కళ్ళు మూసుకున్న కొద్ది క్షణాల్లోనే, ఆకాశం మేఘావృతమౌతుంది. కారు మబ్బులు కమ్ముకుంటాయి. ఊహించని రీతిలో పెద్ద వర్షంతో కుంటలన్నీ జలమయమయ్యాయి.

తన ప్రార్ధనకింత మహిమ ఎలా సాధ్యమయ్యిందో తెలుసుకోవాలనే ఉత్సుకతతో, ఆమె నేరుగా సద్గురువు దగ్గరకెళ్ళింది.

ఆమె చేసిన ఒకానొక మంచి పనియే ఏకంగా ఒక గ్రామంలో ఉండే ఎందరికో జీవనం చూపిందని, వారందరినీ కరవు బారి నుండి రక్షించిందని సద్గురువు చెప్పాడు. ఆమె చేసిన మంచి పని ఏమిటో కూడా వివరిస్తూ, నీవు మంచి యవ్వనంలో, అందంగా వున్న రోజుల్లో, ఓ విటుడు బంగారం నగలు బహుమతిగా ఇస్తానని చెప్పగానే అతడిని కలుసుకొనేందుకు పరుగున ఊర్లోంచి వెళ్తున్నావు. అలా వెళ్తున్న దారిలో, ఒక ఆసామి ఇంట్లో వున్న ఒక లేగదూడ గుంజకు కట్టేసి వుంది. దూడ మెడకు కట్టిన పొడవాటి తాడు, దూడ కాలి క్రింద మెలికపడి, దగ్గర్లోనే వున్న దాని మేతను అందుకోలేక, ఆకలితో అలమటిస్తూ **అంబా** అని కేకలు వేస్తోంది. ఆసామి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దూడ ఆర్తనాదాలు ఆలకించేవారు ఎవరూ లేరు. ఆ సమయంలో నీవు ఆ దారినే వెళ్తూ, దూడ దగ్గరకి దాని ఆహారాన్ని నీ ఎడమ కాలితో తన్ని నీ దారిన వెళ్ళిపోయావు. దూడ ఆకలి తీరింది. ఆ రోజు దూడకు నీవు చేసిన సహాయం చాలా మహత్తరమైందని సద్గురువు ఆమె గురించి వివరించాడు.

ఆ మాట నిజమే కానీ, నేను చేసింది సహాయమనీ, అదొక గొప్ప సేవనీ నేను భావించ లేదు. సరికదా, ఆనాడు నేనేం చేశానో కూడా ఈనాటి దాకా నాకస్సలు గుర్తు లేదని వేశ్య జవాబిచ్చింది. సద్గురువు నవ్వుతూ, నీవు చేసిన సేవ ప్రతి ఫలాపేక్ష లేనిది. నిస్వార్ధమైంది. చేసిన మంచి పనిని కూడా మరచి పోయావు. అందుకే భగవంతుని మెప్పు పొందగల్గావు అని సద్గురువు స్పష్టం చేశాడు.

ఇతరులకు చేసే ఎటువంటి సహాయమైనా నిస్వార్ధంగా వుండాలి. ప్రతిఫలాపేక్ష ఉండరాదు. అదే భగవంతునికి ప్రీతి అని మెహెర్‌బాబా పేర్కొన్నారని ఏరుచ్ ముగించాడు.

# వివాహం

శ్రీమతి మచ్చర్ల పద్మ, శ్రీ మచ్చర్ల నర్సయ్యగారి ద్వితీయ పుత్రిక చి॥ల॥సౌ॥ సంధ్య వివాహం చి॥ సాయిరాజ్‌తో ది: 14.04.2012 శనివారం రోజున ఉ.11:44 ని.లకు, విజయలక్ష్మి గార్డెన్స్, వినాయకుని గుడి దగ్గర, వినాయక్‌నగర్, నిజామాబాద్‌లో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

# నిర్యాణం

❀ **శ్రీకాకుళం** సెంటర్ బాబా ప్రేమికులు శ్రీ కె. రామకృష్ణ బాబా నామస్మరణతో మార్చి 13న బాబాలో ఐక్యమయ్యారు.

❀ **చీపురుపల్లి** సెంటర్ భవన నిర్మాణానికి అనువైన స్థలమిచ్చిన బాబా ప్రేమికులు శ్రీ మహంతి సోములు (90) బాబా నామస్మరణతో 12.4.2012 సా. 6.45 ని.లకు బాబాలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు.

❀ **కామారెడ్డి** బాబా సెంటర్ కార్యవర్గ సంఘ సలహాదారుడైన శ్రీ కొమరిశెట్టి బాలచంద్రం (80) 8.4.2012 , ఆదివారం బాబాలో ఐక్యమయ్యారని శ్రీ కె. గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సిరిసిల్ల

ఎ సిరిసిల్ల బాబా సెంటర్‌లో అవతారుని 118వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినట్లు శ్రీ మెహెరానంద్ పసుపులేటి ఒక ప్రకటనలో తెలిపారు.

# అవతార్ మెహెర్‌బాబా కేంద్ర మార్గదర్శిని

**'అవతార్ మెహెర్‌బాబా కేంద్ర మార్గదర్శిని'** ప్రచురణ తుది మెరుగులు దిద్దుకుంటోంది. రాష్ట్రంలో గల అన్ని బాబా సెంటర్ల కార్య నిర్వాహక సభ్యులు తమ సెంటర్‌ల వివరాలు ఈ ప్రచురణలో ప్రచురించేందుకు వీలుగా తగిన సమాచారాన్ని తక్షణం పంపవల్సిందిగా శ్రీ వల్లూరి నాగేశ్వరరావు (99482 81785), 10-1-61, మెహెర్ నగర్, పాత గాజువాక, విశాఖపట్నం-26 ఒక ప్రకటనలో కోరారు.

# వివాహములు

శ్రీమతి వేగి సీతారత్నం, శ్రీ వేగి రాజారావుగారి ఏకైక పుత్రుడు చి॥ నాగ మెహెర్ సతీష్ వివాహం చి॥ల॥సౌ॥ జీవిత తో ది: 08.04.2012 ఆదివారం రోజున ఉ.11:25 ని.లకు, శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణ మండపం, కుకట్‌పల్లి, హైదరాబాద్‌లో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

శ్రీమతి అంబటి ఉషారాణి, అంబటి రామ కుమార్‌ల కుమారుడు చి॥ భార్గవ వివాహం చి॥ల॥సౌ॥ వెంకట లక్ష్మీ రాగ శ్రావ్యతో 5.04.2012 గురువారం రోజున ఉ.12.31 ని.లకు, గుంటూరులో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు. బాబా ప్రేమిక సహవాస్‌ను హిందూపూర్‌లో ఏప్రిల్ 11న ఏర్పాటుచేసినట్లు ఆహ్వానం పంపారు.





# జాలూ కైకోబాద్



జాలూ కైకోబాద్ దస్తూర్ 2012 మార్చి 1న మ. 2.20 ని.లకు ఎగువ మెహెరాబాద్‌లో బాబా సమాధికి వెనుక గల తమ గదిలో తుదిశ్వాస విడిచి బాబాలో ఐక్యమయ్యారు.

1944 జూలైలో జాలూ తన తండ్రి కైకోబాద్‌తో కలిసి మెహెర్‌బాబా ఆశ్రమంలో శాశ్వతంగా వచ్చి చేరారు. కైకోబాద్ తన భార్య, ముగ్గురు కుమార్తెలతో వచ్చి ఆనాటి నుండి అవతారునికి తన జీవితం అంకితమిచ్చాడు. నాటి నుండి జాలూ, తన తల్లి, అక్క చెల్లెళ్ళతో కలిసి మెహెరాబాద్ కొండపైన వున్నారు. బాబా నవజీవనంలో వుండే రోజుల్లో (1949) కూడా వీరు ఇక్కడే ఒంటరిగా బాబావారి నామస్మరణలో గడిపిన ధన్యులు.

# ప్రొ. అమియకుమార్ హజ్రా



ప్రొ.అమియకుమార్ హజ్రా (80) 2012 మార్చి 24న బాబాలో ఐక్యమయ్యారు. ప్రొ. అమియ ఇంగ్లీషులో రాసిన *The Memoirs of a Zetetic*, *Of Men and Meher Baba*, and *Seekers of Love* గ్రంధాలను తప్పక చదవవల్సినవిగా బాబా ప్రేమికులు పేర్కొంటారు.

మెహెర్‌బాబాతో గల తన సన్నిహిత సాన్నిహిత్యాన్ని ఎంతో హృద్యంగా ఈ గ్రంధాలలో అమియకుమార్ పాఠకులకు అందజేశారు.

# మెహెర్ ప్రేమిక సహవాస్

హైదరాబాద్‌లోని ధరమ్‌కరణ్ రోడ్డు, అమీర్‌పేటలో మెహెర్ ప్రేమిక సహవాస్ 6.4.2012 సా. 5 నుండి 8 వరకు ఘనంగా జరిగింది. శ్రీ నోరి హనుమంతరావు భగద్వచనం గురించి, అవతారుని కార్యక్రమ విశేషాలపై శ్రీ బి. రామకృష్ణయ్య, అలాగే శ్రీ డా॥ ఆర్. జయసూర్య, శ్రీ యం. కృష్ణ ప్రసాద్, తదితరులు మెహెర్‌బాబా సందేశాలపై ప్రసంగించారు. మెహెర్‌బాబా సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకై చేపట్టిన తొలి ప్రయత్నమిదని నిర్వాహకులు తెలిపారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

మీరందరూ ప్రేమోన్మత్తులే.

ఆ మత్తులో నా ఆజ్ఞలని ఉల్లంఘిస్తున్నారు.

ఇలా కావాలని చేస్తున్నారనటం లేదు.

దైవీ ప్రేమోన్మత్తులో ఏం చేస్తున్నారో మీకు తెలియదు.

అసంకల్పితంగా జరుగుతోంది నియమ ఉల్లంఘన.

ఇలా జరగకుండా మీకు దారిచూపిస్తాను, ప్రేమ దారి చూపాల్సిన సమయమాసన్నమైందికూడా.

అవతారమూర్తి కనుక నేనుగా మీకు ప్రేమ మార్గం చూపిస్తే మీకు కష్టాలు ఉండవన్నారు. మీకు ఎదురు వుండదు. భయపడకండి.

మీ వెన్నంటి నేనున్నాను.

మీ అదృష్టం ఎంతో గొప్పది.

మీవంటి వాళ్ళ కోసమే సద్గురువులు దిగివచ్చేది.

మునుపెన్నడూ చూపించని విధంగా నేను మీకు దైవీ ప్రేమ మార్గాన్ని చూపిస్తాను.

నేను సర్వస్వాన్నీ ప్రసాదిస్తాను.

అయితే ఒక షరతు.

సర్వస్వం వదిలిపెట్టి నాకు అంకితం కావాలి మీరు.

అప్పుడే నా వరసిద్ధి మీకు లభించేది అని బాబావారు ప్రేమాశ్రమం పిల్లలకి వివరించారు.

మన ఈ ఆశ్రమ వ్యవహారాలని రుస్తుం చూస్తున్నాడు.

అతనికి ఆ బాధ్యతని అప్పగించింది ఎవరు? నేనే కదా!

అలానే ఆంతరంగిక విధి విధాన పర్యవేక్షణ బాధ్యతని కూడా ఎవరికైనా అప్పగించవచ్చు. వచ్చే ఆరు నెలల్లో మీకు మంచి ఆధ్యాత్మిక తర్ఫీదునిస్తాను.

నేను అనుకొన్న ప్రకారం ఆధ్యాత్మికంగా మిమ్మల్ని తీర్చిదిద్దుతాను.

ఒకవేళ ఈ ఆరు నెలల్లో నేనా పని చేయలేకపోతే ఏమవుతుంది?





ఏమవుతుంది అంటే ఇక్కడ దుకాణం మూసేస్తాను.

ఏ ఇబ్బందీ రాకపోతే నేననుకున్నట్లు చేస్తాను.

ఇబ్బందుల్ని దూరం చేయాలన్నదే నా సంకల్పం.

నా ఉద్దేశ్యం.

మరి నా సంకల్పం నెరవేరాలంటే రుస్తుం కూడా తనవంతు పని చేయాలి.

అతనికి అప్పగించినది బాహ్య విధి.

అతనా విధి మేరకు అన్ని పనులూ చూసుకోవాలి.

ఇప్పుడు నేనేమి చేయబోతున్నాను ఊహించగలరా?

అబ్బే అది మీ వల్లకాదు.

నేనేం చేయబోతున్నానో మీ ఊహకి అందదు.

కాబట్టి ఏం చేయాలి మీరు?

నా ఇచ్ఛ ప్రకారం నడుచుకోవాలి.

నా ఇచ్ఛ ప్రకారం మీ పని చేయాలి.

అంతే దేని గురించీ బెంగపడకండి అన్నారు.

ప్రేమ పథం నుంచి చర్చ భోజన పథం పైకి మళ్ళింది.

రకరకాల కూరలు వంటల ప్రస్తావనకి వచ్చాయి.

బాబావారిలా స్పందించారు.

రక్త వృద్ధికీ రక్త శుద్ధికీ దానిమ్మ, ద్రాక్ష, టమోటో మంచివి.

కానీ ద్రాక్ష వల్ల పిత్తం పెరుగుతుంది.

పైత్యం కలుగుతుంది.

వెన్నుపోటు వున్న వాళ్ళకి బెండకాయ మంచిది.

బంగాళా దుంపల్లో బలం వుంది.

కానీ ఇవి తింటే ఢాం ఢాం అంటూంటే ప్రక్కవాళ్ళు ముక్కు మూసుకొంటారు.

పెసలు, కాయ ధాన్యాలు ఒంటికి మంచివి.

గుమ్మడి, క్యాబేజి, కాలీ ఫ్లవర్, చిక్కుళ్ళు రుచిగా వుంటాయి కానీ సత్తువ నివ్వవు.

ఇహ వంకాయ అంటారా ఇంతకంటే చెత్త కూర మరోటి లేదు.

వంకాయలు తినటమంటే ఆత్మహత్యకి పాల్పడటమేననాలి. వంకాయ రక్తాన్ని నీళ్ళగా మారుస్తుంది.

ముల్లంగి చిన్న ప్రేవులకి మంచిది.

అయితే బంగాళా దుంపల్లాగ, ముల్లంగి కూడా అపానవాయువుని తెప్పిస్తుంది.

పాల కూర అంటారా, చాలా మంచిది అని బాబా చెప్తుంటే

రుస్తుంలో కొంటెతనం తొంగిచూసింది.

ఈ కూరలు మానేసి కోడికూర తింటే సరిపోతుంది కదా బాబా అన్నాడు.

కోడి కూరకి సంస్కారాలు లేవు కదా అన్నాడు.

అందరూ ఘొల్లున నవ్వారు.

ఇది హస్యానికి సమయం కాదన్న హెచ్చరిక బాబావారి మాటల్లో కన్పించింది, మనం మాట్లాడుతున్నది సంస్కారాల గురించి కాదు,

కూరగాయల మంచి చెడుల గురించి అని స్పష్టం చేశారు.

మాంసాహారం ప్రస్తావన రుస్తుం చేశాడు.

కాబట్టి మంచి చెడుల గురించి చెప్తానన్నారు.

చేప మెదడుకి మంచిది.

చేపలో భాస్వరం వుంది. అది మెదడుకి పనికివస్తుంది.

గ్రుడ్డు కూడా మంచిదే. కానీ గ్రుడ్లు ఓ పట్టాన అరగవు.

పాలు అన్నింటికంటే మంచివి.

ఏ ప్రాణికీ హాని లేకుండా దొరుకుతున్నాయి పాలు.

కాబట్టి సర్వత్రా శ్రేష్టమైనవన్నారు.

పాల తర్వాత స్థానం కూరగాయలది.

వాటిల్లో ప్రాణం సంపూర్ణంగా వికసించ లేదు.

అందువల్ల సంస్కారాలు రావు.

అయితే మాంసం తినగానే ఆ జంతువు తాలూకు సంస్కారాలు చుట్టుకొంటాయి.

ఈ సంస్కారాల వల్ల కామం పెరుగుతుంది.

కోపం ఎక్కువవుతుంది. అని బాబావారు చాలా సాధికారికంగా పేర్కొన్నారు.

శాఖాహారానికే తమ ఓటు అని చెప్పకుండానే చెప్పారు.

అలా ఇక ఫలానది తినకూడదని ఆంక్ష పెట్టలేదు.

ఎవరికి ఇష్టమైనది వారు తినవచ్చు.

ఆయా కూరల వల్ల మాంస పదార్థాల వల్ల వచ్చే సాధక బాధకాలని గుర్తుంచుకోండి. మీ వీలునిబట్టి ఆచి తూచి ఏ పనినైనా చేయండి అన్న హితవు బాబావారి 'భోజన పథం' ఉవాచలో వినిపించింది అనవచ్చు.





అక్టోబరు 10వ తేదీన జాల్‌కి బాబావారు ఓ పని పురమాయించారు.

ఓ చెట్టు చూపించి దాని క్రింద గొయ్యితవ్వమన్నారు.

ఆ గొయ్యి ధుని కోసమని చెప్పారు.

ధునిపైన రేకుల షెడ్ వేయమన్నారు.

జాల్ తల వూపాడు.

వెంటనే గునపం చేత బట్టాడు.

ఇంతకూ ఈ జాల్ ఎవరో తెలుసా పాఠక మహాశయా!

అతగాడు బాబావారికి స్వయానా తమ్ముడు.

అలనాటి భరతుడికీ, లక్ష్మణుడికీ రామ వాక్యం లాగ,

ఇలనాటి జాల్‌కి మెహెర్ వాక్యం శివాజ్ఞ క్రింద లెక్క.

అందుకనే బాబావారు అడిగినట్లు, ధుని, దానిపైన రేకుల షెడ్‌ని ఒక్కరోజులో రెడీ చేశాడు జాల్ గారు.

అన్న సంతోషించాడు.

శహభాష్ చెప్పాడు.

ధుని, షెడ్ చూడటానికి వచ్చాడు.

వెంట బైదుల్, రావ్ సాహెబ్, ఛాన్జీ, మెహెర్జీ, ఛగన్‌లు కదిలారు.

వీరంతా బాబా కనుసన్నల్లో మెలుగుతున్న వాళ్ళు.

ప్రేమ మూర్తి చెప్పిన ప్రకారంగా చేయటమే తప్ప మరో ధ్యాస లేని అదృష్టవంతులు. వాళ్ళకి కూడా జాల్ పని నచ్చింది.

అన్న ఆదేశాన్ని తమ్ముడు పాటించిన తీరు అబ్బురపరిచింది.

ఆహా! ఈ తమ్ముడు ఎంతటి అదృష్టవంతుడో అనుకొన్నారు.

దొరకునా ఇటువంటి సేవ ఎవరికైనా అనిపించింది వాళ్ళకి.

బాబావారికి ఇదేమీ పట్టినట్లు లేదు.

ధుని దగ్గర కూర్చొన్నారు.

మెహెరాశ్రమం పిల్లలకి కబురు పెట్టారు.

వాళ్ళు బిర బిరా వచ్చారు.

తమకి దగ్గరగా కూర్చోమన్నారు.

వాళ్ళకి అంతకంటే కావాల్సింది ఏముంది కనుక.

బాబావారి చుట్టూ చేరారు.

పరంధాముడి మాటల్ని శ్రద్ధగా విన్నారు.

నేను మీ కోసమే ఈ షెడ్‌లో కూర్చొంటున్నాను అన్నారు.

ఈ ఏకాంతవాసం మీకోసమే నన్నారు.

ఇక్కడ షెడ్‌లో కూర్చొని చేస్తున్న ఆధ్యాత్మిక పని మీ మంచి కోసమేనని చెప్పారు.

ఈ నా ఏకాంతవాసం, ఈ పని అంతా మీ కోసమే.

ఐనా నేను ఏమి పని చేస్తున్నానో మీకు తెలియదు.

కాబట్టి నేను చెప్తున్నది శ్రద్ధగా వినండి అన్నారు.

బాబావారి ప్రతి మాటనీ శ్రద్ధగా వినే మెహెరాశ్రమ గోపికలు మరింత శ్రద్ధగా ఒదిగి కూర్చొన్నారు.

ఈ వేళ విశేషమేమిటో అనిపించింది.

ఆ ధర్మ సందేహాన్ని బయట పెట్టలేదు.

కానీ, బాబావారీ వేళ ఏమి శెలవిస్తారో అన్న ఆత్రుత వాళ్ళలో కనిపించింది.

మీ సందేహం నాకు తెలియదా అన్నట్లు బాబావారు చిరునవ్వు నవ్వారు.

ఆ నవ్వులో కొత్త అర్థం కనిపించింది చూసేవారికి.

ఈ పిల్లల సందేహాలని తీర్చడమే నా ధర్మం.

అయినా వీళ్ళకేమి తెలుసు?

వీళ్ళు తెలుసుకోవాల్సింది చాలానే వుంది.

అదంతా ఒక్కరోజులో తెలుసుకోవాలంటే వాళ్ళకి నా దయ అవసరం అని బాబావారు చెప్పకనే చెప్తున్నారా అనుకొన్నారు.

ఈ భావన కలగటానికి కారణం బాబావారన్నమాటే.

ఇంతకీ బాబావారేమన్నారు!

తమ ఏకాంతవాసానికి భంగం కలిగించవద్దన్నారు.

షెడ్డు చుట్టుప్రక్కల అల్లరి చేయకూడదన్నారు.

మీరు గడబిడ చేశారో నా ఏకాగ్రత దెబ్బతింటుంది.

నా పనికి అడ్డం వస్తుంది.

అందువల్ల మీకే నష్టమన్నారు.

ఆ నష్టమేమిటో తామే స్వయంగా వివరించారు.

తమ ఏకాంతవాస కార్యక్రమం వల్ల, ఈ చిన్నారులు ఆధ్యాత్మిక పథంలో ముందుకు వెళ్ళగలుగుతారు.

భగవత్ సాక్షాత్కారమో, బ్రహ్మైక్యమో వాళ్ళకి లభించవచ్చుట.

కానీ వాళ్ళ అల్లరి వల్ల బాబావారి పనిలో గడబిడ జరిగితే భగవన్మార్గంలో ముందుకు వెళ్ళలేరట.

చదువు సంధ్యల గురించి కూడా బాబావారు ఓ మాట చెప్పారు.

ఇంగ్లీషు నేర్చుకోండని అన్నారు.





ఈ మధ్య మెహెరాశ్రమ పిల్లలకి చదువు అటకెక్కాయి.

ఇదొక తలకాయపోటయింది.

ఒక ప్రక్కన పేపర్లలోనూ, ఇతరత్రానూ బాబా వ్యతిరేక ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. ఇంకో ప్రక్క టోకా గ్రామస్థుల్లో కూడా బాబా వ్యతిరేకత తీవ్రంగానే వుంది.

టోకా గ్రామ పెద్ద అయితే ఆశ్రమంపై ఓ కన్ను వేసివుంచాడు.

బాబాపై ధ్వజమెత్తడానికి సందు ఎక్కడ దొరుకుతుందా అని ఎదురు చూస్తున్నాడు.

ఈ పరిస్థితుల్లో కనుక పోలీసులు వస్తే ఇంకేముంది పిల్లలు చదవటంలేదని గుర్తిస్తారు. రభస అవుతుంది.

పిల్లల తల్లితండ్రులు ఎవరైనా వచ్చి, తమ పోరగాళ్ళు చదువుకోవటంలేదని తెలిస్తే ఏంచేస్తారు.

ఇంతవరకూ చేసిన నిర్వాకం చాలు.

మావాడ్ని తీసుకుపోతామంటారు.

అన్నంత పనీ చేస్తారు అని బాబావారు పేర్కొన్నారు.

ఈ పొంచివున్న ప్రమాదం నుంచి తప్పించుకునే మార్గం లేదా అని పిల్లలు అనుకుంటుంటే, ప్రేమమూర్తి మార్గోపదేశం చేశారు.

మంజిల్ దగ్గర షెడ్ వేశారు కదా అక్కడకి వెళ్ళండి.

రోజూ మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల సేపు ఇంగ్లీషు నేర్పుతారక్కడ, ఇంగ్లీషు నేర్చుకోండి అన్నారు.

ఇంగ్లీషు పాఠాలా!

మనకెందుకబ్బా దొరల భాష!

ఇందువల్ల మనకి ఒరిగేది ఏమిటట!

ఇవి పిల్లల మనస్సులోని ప్రశ్నలు.

అడగకుండానే వాళ్ళ ధర్మసందేహం తీరింది.

ఇంగ్లీషు నేర్చుకొంటే, వివేకానందుడు, రామతీర్థ, హాఫీజ్, షామ్స్-ఎ-తబ్రీజ్ రచనలని చదవగలుగుతారు అని బాబావారు పిల్లలకి చెప్పారు.

ఈ ప్రముఖుల పేర్లు పిల్లలకి తెలియకపోతే కదా!

హాఫీజ్, వివేకానందుల సూక్తులని బాబావారి నోట వారెన్నిసార్లో విన్నారు.

ఇందువల్ల బాబావారు చెప్పిన మాట వాళ్ళ మనస్సుకి హత్తుకొంది.

ఇంగ్లీషులో పాండిత్యం సంపాదించమని చెప్పటంలేదు.

అటువంటి చదువులు మనకిష్టం లేదని స్పష్టం చేశారు. ఇక్కడ మెహెరాశ్రమంలో చదువు చెప్పటం లేదని కదా నలుగురూ అనుకొంటున్నారు.

ఇందుకనే ఇంగ్లీషు నేర్పిస్తున్నామన్నారు.

ఇంకో కారణం కూడా వుందన్నారు. మీ తండ్రి వచ్చి, మా అబ్బాయికి ఇక్కడ చదువు సంధ్య లేదు తీసుకుపోతామనవచ్చుకదా. అందుకే ముందుకాళ్ళకి బంధంలా ఈ చదువు అన్నారు.

మీరు ఇక్కడ చదువుకొంటున్నారని ప్రజలకి చూపించడానికే ఇంగ్లీషు పాఠాలు అన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్ళటానికీ, చదువుకీ ఏమాత్రం సంబంధం లేదని పేర్కొన్నారు.

భగవన్మార్గంలో మీరు ముందుకు వెళ్ళగలిగేది నా కృప వల్లనే అని చెప్పకనే చెప్పారు.

తాము నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక విశ్వ కార్యక్రమం గురించి మీకు తెలియదన్నారు.

తాము నిర్వహించబోయే విశ్వ కార్యక్రమం మీ వూహకి అందదన్నారు.

ఇంగ్లీషు నేర్చుకోండి, పెద్దయ్యాక ప్రముఖుల ఆధ్యాత్మిక రచనల్ని చదివి ఆనందిచగలుగుతారు, తరించగలుగుతారు అని శెలవిచ్చారు.

ఇదంతా ఎందుకు చెప్తున్నాననుకొంటున్నారా?

దానికీ కారణం వుంది.

ఒకవేళ మీ నాన్న వచ్చి మా పిల్లాడిని తీసుకుపోతామనవచ్చు కదా! అందుకనే ఇంత వివరంగా చెప్పాల్సి వచ్చింది.

అయినా, ఈ సంగతులు మీకెందుకట.

నేను చెప్పినట్లు చేయండి.

ఇంకేమీ పట్టించుకోవద్దు.

నాపైనే వుండాలి మీ ధ్యాస. నిన్న చెప్పినట్లు, చికాకులు ఎన్ని ఎదురైనా సరే, కష్టాల కడలిలో ఈదాల్సి వచ్చినా సరే వెనుకంజ వేయకండి సహనంతో, ఆసక్తితో, భక్తితో ముందుకు కదలండి.

ఇహ మిగిలినదంతా నేను చూసుకొంటానన్నారు.

ఈ వేళ మిమ్మల్ని అందర్నీ విడిచిపెట్టి ఈ షెడ్‌లో ఒంటరిగా కూర్చోబోతున్నాను.

ఈ ఏకాంతవాసాన్ని ఎందుకు చేస్తున్నానో తెలుసా?

మీ కోసమే.

మీ ఆధ్యాత్మిక పురోగతి కోసమేనని బాబావారు విశదం చేశారు.

ఇంకోమాట చెప్పారు.

పిల్లల ధ్యాస కేవలం బాబావారిపైనే వుండాలా!

మరే సంగతిపైకి పోకూడదా!

అబ్బే! అదేమీ లేదన్నారు. ఇతర విషయాలపైకి ఆలోచనలు మ్రళ్ళగూడదన్నారు. ఆ తరంలోకి వెళ్ళవద్దన్నారు. తాము చెప్పినట్లు చేయమన్నారు. నేను చెప్పినట్లు చేయండి





భగవన్మార్గంలో మిమ్మల్ని నేను నడిపిస్తాను, నిస్సందేహంగా అన్నారు.

మరోమాట శెలవిచ్చారు.

రాత్రిపూట వచ్చి నిద్రలేపుతాను ఒకోసారి.

ధ్యానం చేయమంటాను. చలి గజగజ వణికిస్తున్నాసరే మీరు సందేహించకూడదు. నేను చెప్పినట్లు ధ్యానం చేయాలి. నా మాట వినకపోతే, నష్టపోయేది మీరే.

ఇహపోతే భగవత్ ప్రేమ, ఆ ప్రేమామృతంలో మునిగి తేలడం మీకు తెలుసు ఇంత వరకూ ఆ ప్రేమ పిపాసని ప్రక్కకు పెట్టండి ప్రస్తుతానికి.

ఎందుకంటే, ప్రేమ ఓ దాహం వంటిది.

నేను ఇప్పుడే కనుక ప్రేమ ప్రసాదం ఇస్తే, నీటి నుంచి బయడపడ్డ చేపల్లా వుంటుంది మీ పరిస్థితి.

అప్పుడు మీ దాహం ఓ పట్టాన తీరదు.

ఆధ్యాత్మిక మార్గంలో ప్రేమ దప్పిక మహత్యం అటువంటిది.

మనస్సుని తొలిచివేస్తుంది, కుదిపేస్తుంది. గుండెల్ని పిండివేస్తుంది.

మాటలకందనిది ఆ బాధ.

అది ఎట్లా వుంటుందో మీరూహించలేరు.

మీకా కష్టం వద్దు.

రామకృష్ణ పరమహంస భగత్ ప్రేమలో కొట్టుకుపోయేవాడు.

ఆ ప్రేమని ఎంతగా జుర్రుకొన్నా ఆయన దాహం తీరేది కాదు.

ఆ దప్పిక తీరడానికి ఆయనేం చేసేవాడో తెలుసా?

ఆయన వుండే కాళీమాత గుడి ప్రక్కనే హుగ్లీనది ప్రవహించేది.

అందులోకి వెళ్ళి కూర్చొనేవాడు.

ఒక గంటా? రెండు గంటలా? రోజుల తరబడి నీళ్ళలోనే వుండేవాడు.

చైతన్య ప్రభువు విషయంలోనూ ఇంతే.

అయితే ఆయన కష్టం మరోరకంగా వుండేది.

తల వెంట్రుకల నుంచి రక్తం వచ్చేది.

మీకు అంతటి కష్టం రాకూడదు, అంతటి బాధ కలగకూడదు.

ఇదే నేను ఇవ్వాలనుకొంటున్నాను. భగవత్ ప్రేమలో మీరేమాత్రం కష్టపడకూడదు. ఇదే నా ఇచ్ఛ.

మీ బాగోగులు చూడటమే నా బాధ్యత అన్నారు.

'మిస్టిక్స్ ఆఫ్ ఇస్లామ్' అన్న పుస్తకాన్ని తెప్పించారు.

మహమ్మదీయ మతం ప్రకారం అనుభవంలోకి వచ్చే అనేక ఆధ్యాత్మిక మర్మాల గురించీ, అనుభూతుల గురించీ ఈ పుస్తకంలో సవివరంగా వ్రాశారు.

బాబావారి ఆజ్ఞ మేరకి ఆ వివరాలు కొన్ని చదివి వినిపించారు. బాబావారి ప్రతి చర్యకీ ఇదిగో ఇదీ ఫలానా కారణం అని చెప్పలేము. ఈ పుస్తక పఠనం కూడా అటువంటి చర్య కావచ్చు.

బహుశా ధునికీ, ఆ పుస్తకంలో చెప్పిన వ్యాఖ్యలకీ ఏదో కొంత సంబంధం ఉండి వుండాలి.

ఎందుకంటే, బాబావారు ధుని గురించి వెంటనే మాట్లాడారు కాబట్టి.

ఏం చెప్పారు ధుని గురించి?

చలివేస్తే, ధుని దగ్గరకి వస్తాము.

ఒళ్ళు కాచుకొంటాము.

కాసేపటికి చలి మాయమవుతుంది.

ఒక్కసారి కాదు కొంచెం కొంచెంగా, సద్గురువు ధుని వంటి వాడు.

సంస్కారాలు చలి వంటివి.

అందుకనే సద్గురువు సాన్నిధ్యం సర్వోత్తమమైనది.

సద్గురువు సమక్షంలో అరనిమషం గడిపినా చాలు, లక్షల కోట్ల సంస్కారాలు నశించిపోతాయని బాబావారు శెలవిచ్చారు.

అక్టోబరు మధ్యాహ్నం 12 గంటలకు అబ్దుల్లాకి ప్రమోషన్ దొరికింది.

ఈవాళ నుంచి వీడి బస నా టేబుల్ క్యాబిన్‌లో అన్నారు బాబా.

అనటమే తరువాయి, వాడి పెట్టె, పరుపు అక్కడికి మారాయి.

టేబుల్ క్యాబిన్‌లో జాగాకి లోటు లేదు కదా.

ఐనా ఈ కుర్రాడికి ఎంత చోటు కావాలి కనుక.

బాబా ఆజ్ఞ మేరకి టేబుల్ క్యాబిన్ చుట్టూరా తడికల మరుగు ఏర్పాటు చేశారు.

అబ్దుల్లా అదృష్టం పండిందనుకున్నారు అందరూ.

ఎందుకు అని ప్రశ్నించలేదు.

అలా ప్రశ్నించడం ఎవరికీ అలవాటు లేదు.

బాబావారు చెప్పింది వినటం, చేయమన్న ప్రకారం చేయటం ఇదే మండలివారికి తెలిసిన విద్య.

మీకు మేము ఏమాత్రము తీసిపోమంటూ వాళ్ళ అడుగుజాడల్లోనే నడుస్తున్నారు ప్రేమాశ్రమం పిల్లలు.

ఒక్కోసారి మండలివారికంటే రెండు అడుగులు ముందుంటున్నారు కూడా.

ఒక్కోసారి బాబావారు తాము ఫలానా పనిని ఫలానా అవసరార్థం చేస్తున్నామనో, చేశామనో చెప్తుంటారు.

అలా చెపితే, విని, వోహ్! అలాగునా! అనుకోవటం మండలివారికీ, ప్రేమాశ్రమం





పిల్లలకీ అలవాటయింది.

అబ్దుల్లా ప్రమోషన్‌కి కారణాన్ని బాబావారు చెప్పారు.

ఏమిటీ ఆ కారణం?

భగవదన్వేషణలో మునిగి తేలుతున్న ఓ జిజ్ఞాసువు వస్తున్నాడట.

అతగాడిని అబ్దుల్లా గదిలో వుండమంటారట.

అందుకనే అబ్దుల్లా మకాం తమ టేబుల్ క్యాబిన్‌కి మార్పించారట.

ఆ వస్తున్న జిజ్ఞాసువు విదేశీయుడట.

ఆ మహానుభావుడు రేపే వస్తాడని బాబావారు శెలవిచ్చారు.

అతనెవరైనా, ఎంతటి జిజ్ఞాసువు అయినా కావచ్చు కానీ అబ్దుల్లా మాత్రం అదృష్టవంతుడని మరోసారి తేలింది.

వీడు కారణజన్ముడనుకున్నారు అందరూ.

ఆ వేళ నుంచీ, బాబావారు టేబుల్ క్యాబిన్‌లో పడుకోవటం మానేశారు.

నిద్ర సమయానికి మెహెర్ మంజిల్‌కి వస్తున్నారు.

బాబావారి వ్యక్తిగత అవసరాలు గమనించే బాధ్యత ఓ ఇద్దరు కుర్రాళ్ళపై పడింది.

ఆ అదృష్టవంతులు – రాజారామ్, బబన్.

సైన్యంలో ఆర్డర్లీ వ్యవస్థ వుంది.

తెలుగులో బంట్రోతులు అని వీళ్ళని అనవచ్చు.

ఐతే ఆఫీసు బంట్రోతుల్లాగా వీరు పది నుంచి ఐదు వరకు కాక, ఆఫీసరుగారి ఇంటి దగ్గరే ఇరవై నాలుగు గంటలూ వుంటారు.

ఆఫీసరు గారు ఏపని చెపితే ఆపని వెంటనే చేస్తారు.

అసలు చెప్పాల్సిన అవసరం వుండదు.

ఎందుకంటే రోజూ దొరగారికి ఏ టైంకు ఏది కావాలో, ఎలా కావాలో వీళ్ళకి తెలుసు. అది బూటు పాలిష్ కావచ్చు.

మంచి నీళ్ళు కావచ్చు.

స్నానానికి నీళ్ళు కావచ్చు.

తుడుచుకోవటానికి తువ్వాలు కావచ్చు.

ఏది అయినా సరే నమ్మకంగా శ్రద్ధగా చేస్తారు ఆర్డర్లు.

ఇప్పుడు మన రాజారామ్‌కీ, బబన్‌కీ అప్పగించిన పని బాబావారికి ఆర్డర్లలుగా పని చేయడం.

సాక్షాత్తూ పరమాత్ముని కనుసన్నల్లో వుండటమే కాకుండా, పరంధాముడి ఆలనా పాలనా చూసే భాగ్యం దొరికిందీ చిన్నారులకి.

**– సశేషం**

# మెహెర్‌బాబాతో కృష్ణ నాయర్



ఆంగ్ల మూలం: **TEARS OF JOY**

శ్రీ అన్నా ఖండాలే, మెహెరాబాద్.

తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్.

## దెయ్యం

1946 ఫిబ్రవరి.

ఆ రోజుల్లో బాబా మెహెరాబాద్‌లో వున్నారు.

నేను యథావిధిగా నా రాత్రి కాపలా డ్యూటీకి హాజరవుతున్నాను.

ఈ సమయంలో నాకొక వింత అనుభవం ఎదురైంది.

అదేమంటే ఒక దెయ్యం మా గదిలోకి అర్ధరాత్రి సమయంలో ప్రవేశించింది. గది తలుపులు, కిటికీలు మూసివున్నా కూడా ఆ దెయ్యం లోనికి వచ్చింది.

ఒక ముసలివాని రూపమది. తెల్లని గడ్డం, తెల్లని కఫ్నీ – ధరించి వుండేవాడు. కాళ్ళు మాత్రం కనపడేవికావు. తలచుట్టూతా తెల్లని గుడ్డ చుట్టుకుని గంభీరంగా, ఆకర్షణీయంగానే కనపడేవాడు. అందువల్లనే నేనెప్పుడూ అతడిని చూసి భయపడలేదు. ఐతే, అతను ఎప్పుడు కనిపించినా నాలోని శక్తి అంతా తీసేసినట్లయిపోయేది. నీరసం ఆవహించేది.

నా కాలు చేయి కూడా కదపలేనంత నీరసంగా వుండేది. ఆ దెయ్యం బాబా పడుకున్న మంచం దాకా వెళ్ళి, బాబా పాదాలు తాకీ తాకగానే బాబా తన వ్రేళ్ళు కదల్చగానే ఆ దెయ్యం మటు మాయమయ్యేది.

ఈ విషయమై నేను బాబాతో చెప్పలేదు. బాబా కూడా నాతో ఏమీ అనలేదు. ఇలా కొద్దిరోజులు గడిచాక, బాబాతో నేను చూసిన దెయ్యం కథ అంతా చెప్పేశాను. ఆ దెయ్యాన్ని చూస్తూనే నాలో కల్గే నిస్సత్తువ – కదలలేకపోవడం – ఇతరత్రా కూడా పూసగుచ్చినట్లు బాబాతో చెప్పాను.

ఐతే, బాబా ఏమన్నారంటే – అతనేమీ నిన్ను బాధించడం లేదు కదా!!

భయపెట్టడం లేదు కదా!!

నీకెందుకు భయం అని అభయమిచ్చారు.





ఇదిలా వుంటే, మెహెరాబాద్‌లోని బాబా గది నుండి సుమారు ఒక అరమైలు దూరంలో శ్రీరత్నషా గ్యారా వారి కాటేజీ వుంది.

బాబా తాత్కాలికంగా కొన్ని రోజులపాటు అక్కడ వుండాలని నిర్ణయించారు.

మండలి సభ్యుడైన కాకా బారియా ప్రతిరోజూ తెల్లవారు ఝామున 4 గంటలకు వచ్చి, నా డ్యూటీ తీసుకునేవాడు.

ఇది బాబావారి ఆదేశం.

కొద్దిరోజులు అంతా బాగానే జరిగింది.

ఐతే, ఆ తర్వాత ఓ రోజున నడిరాత్రి 2 గంటల సమయంలో ఎవరో కాకా బారియా గదితలుపు తట్టి – నాలుగంటలయింది – లేచి డ్యూటీకి వెళ్ళమన్నట్లు ఆయనకు వినపడింది. దాంతో ఉలిక్కిపడి కాకా బారియా బాబావారి గది దగ్గరకొచ్చి తానొచ్చినట్లు గదిలోపలికి టార్చిలైటు వేశాడు.

ఇది అతను వచ్చినట్లు మా ఇద్దరి మధ్యా వున్న ఓ గుర్తు. దాంతో నేను బయటకొచ్చి, రెండు గంటలకే వస్తే ఎలా? ఇంకా టైం వుంది కదా అంటే, నీవే కదా వచ్చి నాలుగయిందని నన్ను లేపావు అని కాకా నాతో అన్నాడు. నేను బాబాను అలా ఒంటరిగా వదిలి నీ దగ్గరకి ఎప్పుడు వచ్చానని నేను అడిగేసరికి అతను అవాక్కయ్యాడు.

ఇలా వరుసగా నాలుగురోజులు జరిగేసరికి, కాకా బారియా బాబాతో తానిక ఈ డ్యూటీ చేయలేనని – ప్రతిరోజూ ఓ దెయ్యం 2 గంటలప్పుడు వచ్చి, నన్ను నిద్రలేపి, డ్యూటీ కెళ్ళమని హెచ్చరిస్తున్నాడని జరిగినదంతా బాబాతో చెప్పాడు. ఆ మర్నాడు బాబా మెహెరాబాద్ తన గదికి మారారు. అర్ధరాత్రి ఎప్పటిలా ఆ దయ్యం వచ్చింది. బాబానే స్వయంగా లేచి తలుపుతీసి, బయటకెళ్ళారు. నన్ను బయటకు రావద్దని బాబా హెచ్చరించారు. అర్ధరాత్రి 12.15 కు బాబా తిరిగి గదిలోకి వచ్చారు. బాబా శరీరమంతా చెమటతో తడిసి ముద్దయి వున్నారు. పొడి తువ్వాలా తీసుకుని బాబాను శుభ్రంగా తుడిచాను.

ఆ తర్వాత బాబా ముఖం కడుగుకొని నిద్రకు ఉపక్రమించారు. ఆ తర్వాత దెయ్యం తిరిగి రాలేదు.

ఆ తర్వాత, మూడ్రోజులకు బాబాతో అదే విషయం ప్రస్తావించాను. బాబా ఆ దెయ్యం తిరిగి రావటంలేదన్నాను. ఆ పనేదో అయిపోయిందని బాబా ముక్తసరిగా అన్నారు. నేను తిరిగి ఏం పని బాబా అన్నాను. రేపు ఉదయం మండలిహాలులో కూర్చున్నప్పుడు, దీని గురించి గుర్తుచేయమన్నారు.

ఆ మన్నాడు నేనదే విధంగా బాబాకు గుర్తుచేశాను. దాంతో – ప్రతిరోజు రాత్రి ఏం జరుగుతోందో ఒకసారి కృష్ణను అడగండని బాబా మండలివారిని ఉద్దేశించి అన్నారు. నేను ఆ దెయ్యం సంగతంతా చెప్పాను. బాబా ఏమన్నారంటే – ఆ దెయ్యం ఒక గొప్ప

యోగిది. ఏ కారణంగానో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అతనెంత గొప్పవాడంటే – యావత్తు ప్రపంచాన్నే తన కనుసైగలతో కంట్రోలు చేయగలంత శక్తిమంతుడని బాబా వివరించారు.

ఆ యోగి విముక్తి కోరుతూ ప్రతిరోజూ నా దగ్గరకు వస్తున్నాడు. నేనతడిని దూరంగా వుంచాను. నాల్గురోజుల క్రితం అతనికి మానవ దేహం ప్రసాదించాను. కాబట్టి ఇక అతను రాడు. పని అయిపోయిందని తెలియజేశారు. ఎప్పుడైనా ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే స్థూల శరీరం తాలూకా సంస్కారాలన్నీ ఖర్చు అయ్యేదాకా – అలా దెయ్యం మాదిరిగా అవస్థలు పడాల్సిందేనన్నారు. ఈ యోగికి అందువల్లనే మానవ దేహం ప్రసాదించడం ఆలస్యమైందని బాబా అన్నారు. స్థూల శరీరం తాలూక సంస్కరాలు ఖర్చు సాధారణంగా చాలా సంవత్సరాలు పడుతుంది. అవతారుడు దయతలిస్తే క్షణకాలంలో స్థూలదేహం లభిస్తుందని బాబా అన్నారు.

## కాశ్మీర్ పర్యటన – ఛాన్జీ మరణం

బాబా కాశ్మీర్‌లో మస్తుల అన్వేషణలో భాగంగా 1944 ఆగస్టు నెలలో నిర్ణయించారు. బాబా – మండలి వారందరికోసం కాశ్మీర్‌లో ఒక బంగళా అద్దెకు తీసుకోమనీ, ఇలా మరి ఇతర ఏర్పాట్లు చేయడానికై. బాబా తన కార్యదర్శి ఛాన్జీని ముందుగా కాశ్మీర్‌కు వెళ్ళమన్నారు. ఈ సమయంలో ఉడకబెట్టిన బంగాళదుంపలు తినొద్దని బాబా ఛాన్జీని పలుమార్లు హెచ్చరించారు. ఈ హెచ్చరికను బాబా మూడుసార్లు చేశారు. నీవు కనుక ఉడకబెట్టిన బంగాళదుంపలు తిన్నావో – అవి నిన్నే తినేస్తాయి. జాగ్రత్త, అని బాబా హెచ్చరించారు.

ఈ మాదిరిగా బాబా హెచ్చరించారంటే, ఎవరైనా ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా ఆలకించాలి. ఏదో జరగంది జరుగుతుందనడానికి సంకేతంగా బాబా ఇలా హెచ్చరిస్తారు. ఇది మా అనుభవం.

ఛాన్జీ బాబాకోసం క్రొత్తగా నిర్మాణంలో వున్న ఒక బంగళాను అద్దెకు తీసుకున్నాడు. ఆ బంగళా శ్రీనగర్‌కు ఆరు మైళ్ళ దూరంలో వుంది. ఆ బంగళా నిర్మాణపు పనులు పూర్తయ్యేదాకా అన్నట్లు ముందుగా ఓ వారంరోజుల పాటు శ్రీనగర్‌లోని మేజెస్టిక్ హోటలులో దిగారు.

ఛాన్జీకి ఉడకబెట్టిన బంగాళ దుంపలు అంటే చాలా ఇష్టం. ఇది గమనించే బాబా ఛాన్జీని పొటాటోలను తినొద్దని హెచ్చరించారు. ఐతే, ఛాన్జీ బాబా చేసిన హెచ్చరికను తేలికగా తీసుకున్నాడు. బాబా శ్రీనగరు చేరాక, హోటల్లోని తన కార్యదర్శి – ఛాన్జీ గదికి వెళ్ళారు. అతని గదినిండా తినగా పారేసిన బంగాళ దుంపలపైనవుండే తొక్కలతో నిండివుంది. ఇది గమనించి బాబా ఛాన్జీని చీవాట్లు పెట్టారు.





ఆ తర్వాత కొద్దిరోజులకే ఛాన్జీ జ్వరంతో బాధపడుతుంటే, స్థానిక కాశ్మీర్ నర్సింగ్ హోంలో చేర్పించారు. జ్వరం తీవ్రత రోజురోజుకీ పెరుగుతూ – చివరకి డాక్టర్లు 'టైఫాయిడ్' అని నిర్ధారణచేశారు. కాశ్మీర్‌లోనే ఉంటున్న బాబా ప్రేమికుడు డా॥ దౌలత్ సింగ్‌ను ఆసుపత్రిలో ఛాన్జీకి తోడుగా బాబా నియమించారు.

ఆఘస్టు 24 నాటికి ఛాన్జీ అద్దెకు తీసుకున్న బంగళా తయారయ్యేసరికి, ముందుగా బాబా స్త్రీ మండలిని, బంగళాకు వెళ్ళమని ఆదేశించారు. వారి సామానంతా ఒక ట్రక్కులో తీసుకెళ్ళమన్నారు. ఆ ట్రక్కులోనే నన్ను కూడా ప్రయాణించమని, నా సైకిలుని కూడా ట్రక్కులోనే తీసుకెళ్ళమని, బాబా స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

ఐతే, జరిగిందేమంటే – ట్రక్కు (లారీ) అంతా సామానుతోనే నిండిపోయింది. నా సైకిలుకు, నాకూ జాగా లేకుండింది. మండలి సభ్యుడైన విష్ణు మాస్టారు లారీతో సామాన్లతో వెళ్ళాడు. నేను సైకిలుపైన లారీని అనుసరించాను. నేను సైకిలుపై రావడం, బంగళా వెలుపల నిల్చున్న బాబా గమనించారు.

నన్ను చూస్తూనే – సైకిలుమీద ఎందుకొస్తున్నావు? లారీలో కదా నిన్ను రమ్మనిమని చెప్పిందని బాబా నన్ను నిలదీశారు. నేను జరిగిన విషయమంతా చెప్పాను. లారీలో సూది మొనంత జాగాలేదు.

సైకిలు ఎక్కించడానికి. అసలే స్థలం లేకుంది. అందువల్ల – తానిలా చెయవల్సివచ్చిందని వినమ్రంగా చెప్పాను. ఇదేనా విధేయత? అంటే అని బాబా తిరిగి కోపంగా అన్నారు. అంతగా లారీలో స్థలం లేకుంటే, సైకిలును అక్కడే వదిలేసి, గిరవాటేసి, నేను చెప్పినట్లు చేయవల్సింది.

నా మాటకంటే నీకు సైకిలు ఎక్కువన్నమాట?

నా ఆదేశాలకంటే సైకిలు ఎక్కువా?

అని బాబా చివాట్లు పెట్టారు.

'నేను చెప్పింది చెప్పినట్లు ఎందుకు చేయవని' బాబా నన్ను బాగా గదమాయించారు. ఆ తర్వాత నర్మగర్భంగా – ఛాన్జీ కోలుకుని సజావుగా వచ్చాడంటే నీవు పోతావ్!! అన్నారు.

If Chanji improves and comes here, you will die.....

అని స్పష్టంగా అక్షరఫలకంపై పేర్కొన్నారు.

ఆ మర్నాడు బాబా మస్తుల పర్యటనకై వెళ్ళారు. నాకు ఆ రాత్రి నుంచీ జ్వరం పట్టుకుంది. డా॥ నీలూ, డా॥ దౌలత్ సింగ్‌లు మందులు ఇచ్చారు. ఐనా జ్వరం తగ్గలేదు.

రోజురోజుకీ టెంపరేచర్ పెరుగుతొంది. కంట్రోలు తప్పింది. స్థానిక ఆసుపత్రి నుండి

సివిల్ సర్జన్‌ను పిలిపించారు. నా పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు తేల్చారు. దాంతో ఈ విషయాన్ని బాబాకు టెలిగ్రాం ద్వారా తెలియజేశాను. బాబా తన మస్తుల పర్యటనను వాయిదా వేసుకుని తిరిగి నా దగ్గరకు వచ్చారు. ఆరోజున నాకు 'కాంజీ' (గోధుమపిండి జావ) ఇప్పించమని బాబా ఆదేశించారు.

'కాంజీ' నాకివ్వరాదని, ప్రాణానికే ముప్పు వస్తుందని సివిల్ సర్జన్‌లు వారిస్తే, బాబా వారిని గమ్మున వుండమన్నారు. బాబా స్వయంగా – స్పూన్‌తో – 'కాంజీని' నాకు నోటిలో తినిపించారు. బాబా స్పూన్ నానోట్లో పెడుతున్న సమయంలోనే టెలిఫోన్ మ్రోగింది. 'ఛాన్జీ' చనిపోయాడని సమాచారం అందింది. నన్ను మంచంపై అలా పదిరోజులు వుంచారు. క్రమేణా నా ఆరోగ్యం బాగయింది.

ఒకరోజున బాబా నన్ను చూస్తూ – నీవు బ్రతికేవున్నావా? అని చమత్కరించడంతో – చుట్టూతా వున్న మండలివారంతా నవ్వులు పూలు పూయించారు.

1944 ఆగస్టు 25 తెల్లవారుఝామున 5.30 ని.లకు బాబా నామస్మరణతో ఛాన్జీ కన్నుమూశాడు. కాశ్మీర్ లోయలో – ఆ అందమైన ప్రకృతి సోయగాల నడుమ తన తుదిశ్వాస వదలాలని, ఛాన్జీ తరచూ తన తుదికోర్కెగా చెప్పేవాడు. బాబా అతని కోర్కెను ఆ మాదిరిగా తీర్చారు.

ఛాన్జీ అంత్యక్రియలకు బాబా స్వయంగా హాజరయ్యారు. అతని పార్థివ శరీరంపై అవతారుడు పూలమాలను వుంచారు. ఛాన్జీ 20 సంవత్సరాలుపైగా అవతారునికి కార్యదర్శిగా అత్యుత్తమ సేవలందించాడు. బాబావారి కార్యదర్శిగా ఛాన్జీ అవతారుని దినచర్యనంతా డైరీలో నిక్షిప్తం చేశాడు. ఆ డైరీలోని అనేక అంశాలు – మెహెర్ ప్రభు **LORD MEHER** అవతార్ మెహెర్‌బాబా జీవిత చరిత్ర – గ్రంథావిష్కరణకు ఆధారాలుగా నిలిచాయి.

ఛాన్జీ అంత్యక్రియలు పూర్తయ్యాక బాబా తమ బంగళాకు తిరిగి వచ్చి, ఛాన్జీ కుటుంబ సభ్యులకు, ఆదీ – కె – ఇరానీలకు – ఛాన్జీ మరణం గురించి తెలియజేసేలా ఈ మాదిరిగా టెలిగ్రాం ఇప్పించారు.

**CHANJI HAS COME TO ME FOREVER. HE JOINED ME ETERNALLY AND NO ONE SHOULD WORRY - MEHER BABA**

ఈ టెలిగ్రాం ఇవ్వడానికై హబీబుల్లా బేగ్ అను బంగళా వాచ్‌మెన్‌కి బాబా నూరు రూపాయలు విష్ణు మాస్టర్ ద్వారా ఇప్పించారు. టెలిగ్రాం ఇవ్వడానికి తనకు కేవలం పది రూపాలయలు మాత్రం ఖర్చయిందని, మిగిలిన 90 రూపాయలు తిరిగి విష్ణు మాస్టర్‌కి ఇవ్వబోతుంటే, బాబా వద్దు ఉంచుకో. నీవొక గొప్ప దైవీ కార్యాన్ని నెరవేర్చావు. బట్టలు కుట్టించుకోమని, ఆ మిగిలిన నగదును నజరానాగా ఇచ్చారు. ఇదొక అవతారుని లీల మాత్రమే.





# జాగ్రత్త! జాగ్రత్త!!

## బాబావారి హెచ్చరికలు

మేం బాబాతో పాటు లాహోర్‌లో ఉన్న రోజులవి. ఒక సందర్భంలో రాత్రి కాపలావున్నప్పుడు చేతిలో కర్ర, టార్చిలైటు ఉంచుకో, జాగ్రత్త అని చెప్పి – బాబా పలుమార్లు నన్ను హెచ్చరించారు. ఇదే మాటను ఓ హెచ్చరికగా మూడుసార్లు పైగా అన్నారు.

బాబావారి ఈ హెచ్చరికలు నన్ను ఆశ్చర్యపరిచాయి. ఐతే, బాబా ఇలా హెచ్చరిస్తున్నారంటే, ఏదో గూఢార్థం వుందని నా గత అనుభవాల దృష్ట్యా నాకు తెలుసు. దాంతో నేను చాలా జాగ్రత్తగానే ఆనాటి రాత్రి గడిపాను.

ఐతే, ఏమీ జరగలేదు. నేనూ ఊపిరిపీల్చుకున్నాను. నన్నేదో భయపెట్టాలనీ, మరింత జాగ్రత్తగా నేనుండాలనే ఉద్దేశ్యంతో బాబా ఇలా హెచ్చరించారేమో అనుకుని తృప్తిపడ్డాను.

ఆ మర్నాడు తిరిగి రాత్రి కాపలాలో వుండగా, బాబా నన్ను ఉద్దేశించి – జాగ్రత్తగా వుండమని హెచ్చరించారు.

ఈ హెచ్చరికతో నాకు విసుగొచ్చి – బాబా నీవు ఇంతక్రితమే చెప్పావు కదా... ఇంకా ఎందుకు అదేమాట – పదేపదే – చెప్తావని – కొంత విసుగ్గా అన్నాను. బాబాకు కోపం వచ్చి – నన్ను జాగ్రత్తగా మాట్లాడమని చివాట్లు పెట్టారు. నేను ఏదైనా చెబితే అందులో అర్థం వుంటుంది. నేను వట్టిగా ఎందుకు చెప్తాను. అంటూ నే చెప్పిన హెచ్చరికలను ఓసారి గట్టిగా మూడుసార్లు చెప్పమన్నారు.

నేను అదేవిధంగా మూడుసార్లు గట్టిగా పైకి అన్నాను. అదేమనంటే – నేను రాత్రి కాపలాలో వున్న సమయంలో, బంగళా చుట్టూరా తిరిగేటప్పుడు చాలా జాగ్రత్తగా వుంటాను. చేతిలో గట్టి కర్ర, టార్చిలైటు తీసుకెళ్తాను.

నేను జాగ్రత్తగా – అప్రమత్తంగా – అప్రమత్తంగా, అప్రమత్తంగా, ఉంటానని మూడుసార్లు బాబాతో అన్నాను. ఐనా కూడా – నేను యధాలాపంగా – నా ఇష్టమొచ్చినట్లు ఉన్నాను. కాగా, ఓరోజు రాత్రి కాపలావుండగా ఒకపెద్ద నల్లని పొడవాటి నాగుపాము నాకళ్ళబడింది. వెంటనే నేలమీద మట్టిని తీసుకుని దాని కళ్ళలోకొట్టాను. దాంతో అది నావైపు వచ్చేలా చేశాను. ఆ తర్వాత నాదగ్గర వున్న కర్రతో కొట్టి చంపేశాను.

ఈ తంతు జరుగుతున్న సమయంలో వచ్చిన పెద్ద శబ్దానికి బాబా తన గదిలోనించి బయటకొచ్చారు. ఏమయిందని బాబా వాకబుచేశారు. జరిగినదంతా బాబాతో చెప్పగా – ఓ హో... అలాగా అని తిరిగి తన గదిలోకి వెళ్ళిపోయారు. బాబా నన్నెందుకు జాగ్రత్త! జాగ్రత్త!! అని హెచ్చరించారో నాకప్పుడు అర్థమయింది!!

# మెహెర్ హెల్త్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్



మెహెరాబాద్‌లో వున్న మెహెర్ హెల్త్ సెంటర్‌కు గౌ. అసుపత్రి అడ్మిసిస్ట్రేటర్‌గా వున్న శ్రీ వై.యస్. రావును మెహెర్‌బాబా ట్రస్టు తాత్కాలికంగా తొలగించినట్లు తెలిసింది. మెహెర్‌బాబావారి ఆదేశాల మేరకు ఆరంగాంలో వుండే పేద ప్రజల కోసం ప్రత్యేకంగా ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. కాగా, శ్రీ వై.యస్.రావును ఆసుపత్రి అడ్మిస్ట్రేటర్‌గా సుమారు నాలుగేళ్ళ క్రితం ట్రస్టు నియమించింది. ఈయన నేతృత్వంలో తెలుగునాటగల బాబా ప్రేమికుల ఆర్థిక సహాయంతో ఆసుపత్రికి అవసరమైన మినీ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుతోపాటు మరెన్నో పేద ప్రజానీకానికి అవసరమైన వైద్య సేవలు అందజేసేందుకు వీలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఐతే, మెహెర్ హెల్త్ సెంటర్‌లో నెలకొల్పిన మినీ ఆపరేషన్ థియేటర్‌ను దిగువ మెహెరాబాద్ ఏ-హాస్టలుకు సమీపంలో గల మెహెర్ హాస్పటల్‌కి తరలించమని శ్రీ రావుని ట్రస్టు సభ్యులు ఆదేశించారని, అందుకు శ్రీ రావు తొలుత తన అభ్యంతరం తెలియజేశారని స్థానికుల కథనం.

మెహెర్ హెల్త్ సెంటర్‌లో, అలాగే మెహెర్ హాస్పటల్‌లో రెండు చోట్ల కూడా గత కొన్నేళ్ళుగా అవసరమైన పేదవారికి కంటి శుక్లాల ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు. మెహెర్ హాస్పటల్‌లో ఇలాంటి ఆపరేషన్ జరిపినవారికి రెండురోజులు విశ్రాంతి కల్పించి, తగిన జాగ్రత్తలు చెప్పి పంపే వీలుంది. ఆ మాదిరిగా వారు రెండురోజులు పాటు మెహెరుని సన్నిధానంలో గడిపే సదవకాశమూ వుంది. ఐతే, ఆరంగాంలో వున్న మెహెర్ హెల్త్ సెంటర్‌లో ఇలాంటి సౌకర్యాలు లేవు. ఇన్-పేషంట్స్ సౌకర్యంలేని మెహెర్ హెల్త్ సెంటర్‌లో పేదలకు కంటి శుక్లాలు ఆపరేషన్‌లు నిర్వహించడం నిలిపివేయాలని, అలాగే, ఆ ఆపరేషన్ థియేటర్‌ను సయితం మెహెర్ హాస్పటల్‌కు తరలించమని శ్రీ రావుని బాబా ట్రస్టు ఆదేశించింది. ఐతే, ఈ విషయంలో శ్రీ రావు తీసుకున్న నిర్ణయం ట్రస్టు వారి ఆదేశాలు ధిక్కరించినట్లుగా భావించి శ్రీ వైయస్ రావుని అసుపత్రి అడ్మిసిస్ట్రేటర్ పదవి నుంచి తప్పించినట్లు బాబా ప్రేమికులు తెలిపారు.

వై యస్ రావు సుమారు నాలుగు దశాబ్దాలుకు పైగా బాబా సేవలో ముఖ్యంగా మెహెరాబాద్‌లో ఎన్నో విధాల ప్రశంశనీయమైన సేవలందించారు. సమర్థుడు. నిజాయితీపరుడుగా గుర్తింపువున్నప్పటికీ, కొన్ని విషయాల్లో ఆయన నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా, ముక్కుసూటిగా, కరుకుగా వుండే ఆయన వ్యవహారశైలి, ఆయన్ని ఇలాంటి ఇబ్బందుల్లో నెడుతుండటం సహజమని ఆయన సన్నిహితులు పేర్కొంటారు. ఐతే, ట్రస్టు సభ్యులు తగిన పునరాలోచన చేసి, శ్రీ రావును తిరిగి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్‌గా నియమించాలని పలువురు బాబా ప్రేమికులు కోరుతున్నారు.







**తాడేపల్లిగూడెం సెంటర్‌లో అవతారుని 118వ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించామని స్థానిక సెంటర్ అధ్యక్షులు డా. విజయసారధి తెలిపారు.**

## ఇప్పిలిపేట బాబా సెంటర్ 5వ వార్షికోత్సవం

రాజాం మండలం ఇప్పిలిపేటలో గల స్థానిక బాబా సెంటర్ 5 వ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ ఒకటో తేదీన ప్రేమిక సహవాస్ ఘనంగా జరిగింది. సెంటర్ కార్యదర్శి శ్రీ పి. మహేశ్వరరావు బాబావారి సప్తవర్ణ పతాకాన్ని అవిష్కరించారు. ఈ సహవాస్‌లో బాబా ప్రేమికులు శ్రీ సి.వై.చింతామణి, శ్రీ అఘోరపతి, మాధవీ లత, శ్రీ కృష్ణంనాయిదు తదతరులు బాబావారి సందేశాలపై ప్రసంగించారు. శ్రీ ఎన్.వి.రామారావు, విశాఖ సెంటర్ కార్యదర్శి సహవాస్ కార్యక్రమాన్ని కడు రమ్యంగా నిర్వహించారు.

## మెహెర్‌బాబా నామ సంకీర్తన

మెహెర్ క్లినిక్ 7 వసంతాలు పూర్తి చేసుకొని 8వ సంవత్సరములో అడుగిడిన సందర్భములో 'అవతార్ మెహెర్‌బాబా నామ సంకీర్తన గుమస్తా సంఘ భవనము, శ్రద్ధనంద్ గంజ్ ఆవరణ, నిజామాబాద్‌లో 25.03.2012 ఆదివారము రోజు ఉ. 6 గంటల నుండి 7 గంటల వరకు ఘనంగా జరిపినట్లు తెలిపారు.

**డా॥ లలిత జ్ఞాన్ కుమార్, మెహెర్ క్లినిక్**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మావు,
పరమాత్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మా - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియతమ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.